@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512

ఆదివారం
08 నవంబర్ 2026

సూర్యపేట, హైదరాబాద్

మన మీ.. వార్త

ప్రతి అక్షరం... ప్రజల కోసం

తెలుగు దిన పత్రిక

MANA MI VARTA NEWS

సంపుటి : 02
సంచిక :126
పేజీలు : 12 వెల : 5/-

PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE







మేడిగడ్డ వద్దే వారికి సరైన శిక్ష

- కాళేశ్వరం నిర్మాణంలో భారీ తప్పిదాలు
- పాలమూరును పట్టించుకోని గత ప్రభుత్వం
- భూములు కోల్పోయే రైతులకు ఎకరాకు రూ.20 లక్షలు
- హకీంపేటలో 250 ఎకరాల్లో ఎడ్యుకేషన్ హబ్
- ఈ నెల 9న కొడంగల్‌లో రూ.10 వేల కోట్ల పనులకు శ్రీకారం
- తాండూరు కందిపప్పుకు ప్రపంచ గుర్తింపు
- యాసంగిలో ఆరుతడి పంటలకే ప్రాధాన్యం
- ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు సమష్టి కార్యాచరణ



కొడంగల్

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణకు, ముఖ్యంగా పాలమూరు ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ అందుబాటులో ఉన్నప్పటికీ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయలేకపోయారని ఆరోపించారు. తెలంగాణకు వరప్రదాయనిగా మారాల్సిన ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టును పక్కనపెట్టి, దాని పేరు, స్థలం మార్చి, అంచనాలు పెంచి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలోనే నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అప్పుడే కుప్పకూలిందని, దానికి బాధ్యత వహించాల్సిన నాయకులు ఇప్పుడు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేటలో శనివారం నిర్వహించిన రైతుమేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం అగ్రి ఎక్స్‌పో స్టాళ్లను సందర్శించి వ్యవసాయ ఉత్పత్తులు, ఆధునిక సాగు పద్ధతులను - మిగతా 11లో



దక్షిణాదికి బుల్లెట్ రైలు కానుక

- బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు 2 గంటల 10 నిమిషాలే!
- బెంగళూరు--చెన్నై మధ్య 73 నిమిషాలే
- ఏడు హైస్పీడ్ కారిడార్లకు కేంద్రం ప్రతిపాదన
- హైదరాబాద్--చెన్నై మధ్య 2 గంటల 55 నిమిషాలు
- రూ.16 లక్షల కోట్ల పెట్టుబడుల అంచనా
- 4 వేల కిలోమీటర్ల మేర హైస్పీడ్ నెట్‌వర్క్
- ఐటీ, వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు భారీ ప్రయోజనం

గాంధీ, నెహ్రూల స్థాయి మోదీకి ఎప్పటికీ రాదు!

- ప్రధాని మోదీపై అభిజీత్ దీప్కే తీవ్ర విమర్శలు..
- 120 ఏళ్ల అధికారంలో ఉన్నా ఆ మహానేతలతో పోలిక సాధ్యం కాదు..
- ఎస్ఐఆర్‌పై పోరాటం ఆగదని స్పష్టీకరణ





ప్రజాస్వామ్యానికి బీజేపీ తీవ్ర నష్టం చేసింది..

- వ్యవస్థల పునరుద్ధరణకు సమష్టి కృషి అవసరం: సోనియా గాంధీ
- మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత విమర్శలు..
- ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు..
- ఆత్మకథలో రాజీవ్‌తో అనుబంధం, రాజకీయ ప్రయాణం

ఎమర్జెన్సీపై కీలక వ్యాఖ్యలు..

ఎమ్మెల్సీ ఓటు కోసం పట్టభద్రుల క్యూ!

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదుకు పోటెత్తిన దరఖాస్తులు!
- రెండు నియోజకవర్గాల్లో 12.69 లక్షల అప్లికేషన్లు..
- గత ఎన్నికల కంటే భారీగా పెరిగిన స్పందన..
- రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో అత్యధిక నమోదు..
- డిసెంబర్ 30న తుది ఓటరు జాబితా



హైదరాబాద్

తెలంగాణలో త్వరలో జరగనున్న రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఎన్నికలకు ఓటరు నమోదు ప్రక్రియకు భారీ స్పందన లభించింది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 12,69,761 దరఖాస్తులు అందాయి. గ్రాడ్యుయేట్ ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు ఫామ్-18 సమర్పించే గడువు ముగిసింది. గత 2021 ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో వచ్చిన దరఖాస్తులతో పోలిస్తే ఈసారి సంఖ్య గణనీయంగా పెరిగింది. రెండు నియోజకవర్గాల్లోనూ పట్టభద్రులు పెద్ద సంఖ్యలో ఓటు హక్కు కోసం ముందుకొచ్చారు. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి మొత్తం 5,99,394 దరఖాస్తులు అందాయి. జిల్లాలవారీగా చూస్తే రంగారెడ్డిలో అత్యధికంగా - మిగతా 11లో



చైనా క్షిపణులకు చెక్ పెట్టేందుకు అమెరికా మాస్టర్‌ప్లాన్

- రెండో ప్రపంచ యుద్ధం నాటి ఎయిర్‌బేస్‌లకు మళ్లీ కళ!
- పసిఫిక్‌లో నాలుగు ఎయిర్‌ఫీల్డ్‌ల విస్తరణకు అమెరికా ప్రతిపాదన
- రెండో ప్రపంచ యుద్ధం నాటి టినియన్ ఎయిర్‌బేస్ కూడా జాబితాలో
- ఏడాదికి 6,080 విమాన కార్యకలాపాలు నిర్వహించే అవకాశం
- ఒక్కో ప్రాంతంలో వెయ్యి మంది సైనికులతో విన్యాసాలు
- చైనా క్షిపణి దాడుల ముప్పును ఎదుర్కొనేందుకు ఏసీఈ వ్యూహం

నాలుగు నగరాలకు ఇందిరమ్మ టవర్స్!

- వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, నల్గొండలో నిర్మాణాలు
- నాలుగు కార్పొరేషన్లకు ఇందిరమ్మ టవర్స్
- ఇక వరంగల్‌లోనూ ఇందిరమ్మ టవర్స్
- ఇందిరమ్మ టవర్స్ విస్తరణకు సర్కారు సిద్ధం
- త్వరలోనే ఇందిరమ్మ టవర్స్ నోటిఫికేషన్
- మరో నాలుగు నగరాల్లో ఇందిరమ్మ ఇళ్లు
- పేదలకు బహుళ అంతస్తుల ఇళ్లు
- నాలుగు నగరాల్లో 480 ఇళ్ల చొప్పున నిర్మాణం



హైదరాబాద్

రాష్ట్రంలోని పేద, అల్పాదాయ వర్గాల సొంతింటి కలను నెరవేర్చే దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో ప్రయోగాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ గృహ నిర్మాణ పథకాన్ని రాష్ట్రంలోని మరో నాలుగు ప్రధాన నగరాలకు విస్తరించాలని నిర్ణయించింది. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్లలోనూ ఇందిరమ్మ టవర్స్ నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఒక్కో కార్పొరేషన్‌లో 480 ప్లాట్ల చొప్పున నిర్మించేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇందుకు సంబంధించి త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్‌ను పది అంతస్తుల్లో నిర్మిస్తుండగా, మిగిలిన నాలుగు నగరాల్లో జీ+5 - మిగతా 11లో

చమురు శుద్ధిలో భారత్ దూకుడు

- అమెరికా, యూరప్‌పై వ్యూహాత్మక ఆధిక్యం
- చమురు శుద్ధి సామర్థ్యంలో భారత్‌కు ప్రపంచంలో నాలుగో స్థానం
- ఏడాదికి 267.1 మిలియన్ టన్నుల ప్రస్తుత సామర్థ్యం
- 2030 నాటికి 300 మిలియన్ టన్నుల లక్ష్యం
- ముడి చమురు అవసరాల్లో 88 శాతం దిగుమతులపైనే ఆధారం
- ఆరు నెలల్లో పెట్రోలియం ఎగుమతుల విలువ 27.2 బిలియన్ డాలర్లు



సంపాదకీయం

పౌరహక్కులకు ‘సుప్రీం’ అండ

ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రాణప్రదంగా భావించే రాజ్యాంగంలోని పౌరహక్కులకు ఎట్టిపరిస్థితుల్లోనూ భంగం కలగనీయరాదని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం గురు వారం తీర్పునివ్వడం హర్షించదగ్గది. అరెస్టయిన వ్యక్తిని 24 గంటల్లోగా మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచాలన్న రాజ్యాంగంలోని 22(2) అధికరణం, దానికి అనుగుణంగా వచ్చిన బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 58 దాదాపు అన్ని ప్రభుత్వాలూ బేఖాతరు చేస్తున్నాయి. గత రెండున్నరేళ్లుగా ఆంధ్రప్రదేశ్‌లో పోలీసులు రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ప్రాథమిక హక్కుల్ని భ్రష్టుపట్టిస్తున్నారు. నిర్బంధంలోకి తీసుకొనే సమయం ఒకటైతే, అరెస్టు చూపించే సమయం మరోటి. ఈ రెండింటిమధ్యా వ్యత్యాసం కొన్ని గంటలు కావొచ్చు, కొన్ని రోజులు కావొచ్చు, నెలలు కావొచ్చు. అటుపై బెయిల్ లభించినా మళ్లీ మళ్లీ అరెస్టు చేయటం కూడా సర్వసాధారణం. విషాదమేమంటే కింది కోర్టులు సైతంఈ విషయంలో మౌనంగా ఉండిపోతున్నాయి. ఈ స్థితి పోలీసులు మరింత బరితెగించ టానికి ఆస్కారమిస్తోంది. త్రిపుర, మద్రాస్, కేరళ హైకోర్టులు నిందితుల్ని హాజరుపరిచే విషయంలో ఇచ్చిన తీర్పులపైనా, చట్టాలకు అవి ఇచ్చిన భాష్యంపైనా సుప్రీంకోర్టుఅసంతృప్తి వ్యక్తం చేయటం చూస్తే దేశంలో కోర్టుల పనితీరు ఎంతగా మెరుగుపడాల్సివుందో అర్థమవుతుంది.

నిందితులకు బెయిల్ రాకుండా నిరోధించే ప్రత్యేక చట్టాల్లోని నిబంధనలకూ,రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకూ మధ్య సమస్య తలెత్తితే ఎప్పుడైనా రాజ్యాంగ నిబంధనలదే పైచేయి అవుతుందని ధర్మాసనం చెప్పటం ఊరటనిచ్చే అంశం. రాజ్యాంగ అధికరణం 21కింద తన కేసులో వేగవంతంగా విచారణ జరపాలని కోరే హక్కు, బెయిల్ కోరే హక్కు నిందితులకుంటుందనీ, ఏ చట్టమూ దాన్ని ఉల్లంఘించటానికి వీల్లేదనీ న్యాయమూర్తులు చెప్పారు. ఏ చట్టాలైనా నిర్దిష్ట నేపథ్యంలో వస్తాయి.

మాదకద్రవ్యాల వ్యాప్తిని కట్టడి చేయటానికి తీసుకొచ్చిన మాదకద్రవ్యాలు, మానసిక స్థితిగతులపైతీవ్ర ప్రభావం చూపే పదార్థాల నియంత్రణ చట్టం(ఎన్‌డీపీఎస్) అయినా, ఉగ్రవాద చర్యల్నీ, వేర్పాటువాద ధోరణుల్నీ అరికట్టడానికి తీసుకొచ్చిన చట్టవిరుద్ధ కార్యకలాపాల (నియంత్రణ) చట్టం (యూఏపీఏ) అయినా, అక్రమ మార్గాల్లో డబ్బు తరలించటాన్ని నిరోధించటానికి ఉద్దేశించిన పీఎంఎల్ఏ అయినా అంతర్జాతీయంగా దేశాలమధ్య కుదిరిన అవగాహనల పర్యవసానంగానో, ఉగ్రవాద చర్యలు ఎక్కువైనాయనో భావించి తెచ్చినవి. పీఎంఎల్ఏలోని సెక్షన్ 45, ఎన్‌డీపీఎస్‌లోని సెక్షన్ 37ల్లోని కఠిన నిబంధనల కారణంగా బెయిల్ రావటం అత్యంత దుర్లభం. నిందితుడు నేరం చేయలేదని కోర్టు బలంగా నమ్మడం లేదా భవిష్యత్తులో ఎలాంటి నేరానికీ పాల్పడబోడని విశ్వసించడం బెయిల్ ఇవ్వడానికి ప్రాతిపదికని గతంలో సుప్రీంకోర్టు తెలిపింది. ఏ చట్టంకింద నిర్బంధించినా సకాలంలో సరైన విచారణ జరిపి శిక్షించాలన్నదే మన రాజ్యాంగమైనా, అంత ర్జాతీయ మానవహక్కుల నిబంధనలైనా చెప్పేది. కానీ నేర నిరూపణకన్నా, ఆ వంకన జరిగే విచారణ క్రమమే శిక్షగా మారుతోంది. పీఎంఎల్ఏ, ఎన్‌డీపీఎస్ చట్టాల కింద అరెస్టయిన వారితోపాటు యూఏపీఏ కేసులు ఎదుర్కొంటున్నవారికీ ఇదే జరుగుతోంది. 2018 నాటి భీమా కోరెగావ్ కేసు అయినా, 2020నాటి ఢిల్లీ అల్లర్ల కేసు అయినా ఇందుకు ఉదాహరణలు. అమల్లో ఉండే చట్టాలు ప్రభావవంతంగా లేవనుకున్నప్పుడు వాటిని సవరించటమో లేదా కొత్త చట్టాలు తీసుకురావటమో చేయటం సహజం. ఆ సందర్భంగా పార్లమెంటులో జరిగే చర్చల్లో పాలకులు వాటిని దుర్వినియోగం కానీయబోమంటారు. కానీ చట్టాల్లోఅందుకు సంబంధించిన రక్షణలుండవు. పర్యవసానంగా విచారణ పూర్తయి, విధించే శిక్షతో పోల్చినా అంతకన్నా ఎక్కువ కాలం నిందితులు జైల్లో ఉంటున్న ఉదంతాలు కోకొల్లలు. అయితే ఈ తీర్పువల్ల తక్షణం మారేదేమీ ఉండక పోవచ్చు. ఎందుకంటేఇంతక్రితం మరో ద్విసభ్య ధర్మాసనం ఇందుకు విరుద్ధమైన తీర్పునిచ్చింది. ఒకే స్వభావంగల కేసుల్లో రెండు ధర్మాసనాలు భిన్నంగా ఆలోచించాయి గనుక, విస్తృత ధర్మాసనం ముందుకు ఈ అంశం వెళ్తుంది. అక్కడ ఏం తేలుతుందన్న సంగతలా ఉంచితే పౌరుల హక్కులకు ఛత్రంపట్టిన ఈ తాజా తీర్పు కొనియాడదగింది.

ట్రంప్, మోదీ మధ్య పోలికలన్నీ పైపైనే!



అమెరికా మధ్యంతర ఎన్నికల్లో అక్కడి రిపబ్లికన్ పార్టీకి అనూహ్య ఓటమి ఎదురుకావటం చూసి ప్రపంచవ్యాప్తంగా లిబరల్స్ చాలా సంతోషంగా ఉన్నారు. వారే కాదు, ట్రంప్ పాలన ప్రపంచవ్యాప్తంగా ఎంత గందరగోళాన్ని సృష్టించిందో చూసి ఆందోళన చెందినవారంతా ఈ ఫలితాలను చూసి సంతోషించారు. ప్రపంచమంతా ఎందుకు ఇంత ఊరట చెందిందో అర్థం చేసుకోవడం సులువే. మనలో చాలామంది అమెరికాను, దాని రాజకీయ వ్యవస్థను చాలా కట్టుదిట్టమైనదని భావిస్తూ పెరిగారు. మా యూనివర్సిటీలో కూడా అమెరికా రాజకీయ వ్యవస్థ గురించి అలాగే బోధించారు. అమెరికాలో వ్యవస్థల మధ్య పరస్పర నియంత్రణ చాలా బలంగా ఉంటుందనీ, అందుకే ఎవరో ఒక వ్యక్తి దూకుడు వల్ల మొత్తం వ్యవస్థ తడబడే అవకాశం లేదనీ మాకు చెప్పారు. ఆ దేశంలో ప్రతి నిర్ణయం వెనుకా అందరి ఏకాభిప్రాయమూ ఉండటమన్నది తప్పనిసరి అన్నారు. కానీ ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక ఆ భ్రమలన్నీ పటాపంచలయ్యాయి. తన దేశం ఏ ఆదర్శాల మీద నిలబడిందో వాటి పట్ల ఏ ఖాతరూ లేని ఒక బలమైన నాయకుడు తల్చుకుంటే వ్యవస్థల మధ్య పరస్పర నియంత్రణను సులభంగా రద్దు చేయగలడు, సుప్రీంకోర్టు నుంచి మద్దతు కూడగట్టుకోగలడు, చట్టసభలను చెప్పుచేతల్లో పెట్టుకుని నడిపించగలడు, మీడియాను బెదరగొట్టగలడు, మైనారిటీలను పీడించగలడు, కుబేరులైన దోస్తులకు మరింత దోచిపెట్టగలడు, కీలక నిర్ణయాల వెనుక ఏకాభిప్రాయం ఉండాలన్న సూత్రాన్నే అపహాస్యం చేయగలడు.

భారత్ విషయానికొస్తే-- ఇక్కడి ప్రజాస్వామ్య వ్యవస్థపై మనకు ఆ మాత్రం భ్రమలు కూడా లేవు. ఇక్కడ ఒక బలమైన నాయకుడు తల్చుకుంటే చాలా సులభంగా రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేయగలడని మనకు తెలుసు. ఇందిరాగాంధీ ఆ పని చేశారు. ఇప్పుడు ప్రధానమంత్రి మోదీ కూడా, ఏకాభిప్రాయ సూత్రాన్ని లెక్కచేయకుండా, ప్రజాస్వామ్య గత ఆనవాయితీలను పట్టించుకోకుండా, ఇష్టం వచ్చినట్టు ఏదైనా చేయగలుగుతున్నారు.

ట్రంప్‌కు ఎదురుదెబ్బ తగిలినందుకు భారత్‌లో కొందరు ఆలోచనాపరులు సంతోషించారంటే దానికి కారణం-- అమెరికా పరిణామాలను మన దేశ పరిస్థితులకు అన్వయించుకున్నప్పుడు వారిలో చిగురించిన ఆశే! ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతుడైన ట్రంప్ లాంటి వ్యక్తికే ఎదురుదెబ్బ తగిలిందంటే, మరి మన దేశ నాయకత్వం పరిస్థితి ఏమిటి? ఇక్కడ కూడా అదే జరిగే అవకాశం ఉందా? అన్నది వారి ఆలోచన. క్లుప్తంగా చెప్పాలంటే, అవును, జరిగే అవకాశం ఉంది. అయితే అమెరికా, భారతదేశాల మధ్య పోలికల గురించి మనం అతిగా ఊహించుకోకూడదు. ఎందుకంటే ఈ రెండు దేశాల మధ్య ముఖ్యమైన తేడాలు కూడా ఉన్నాయి.

ముందు పోలికల గురించి మాట్లాడుకుందాం. అమెరికాలో ఎన్నికల ఫలితాల తర్వాత అక్కడ గెలిచిన డెమొక్రటిక్ అభ్యర్థులు చేసిన ప్రసంగాలను వింటే, అవి మనకు ఎంతోకొంత ఈ దేశంలోని పరిస్థితిని గుర్తుచేయక మానవు. ఉదాహరణకు, మిషిగన్ నుంచి కొత్తగా ఎన్నికైన 42 ఏళ్ల సెనేటర్ అబ్దుల్ ఎల్ సయెద్-- తన ప్రత్యర్థులు ఇస్లాంను ఒక దుష్ట మతంగా చిత్రీకరించారనీ, ముస్లింలపై వ్యతిరేకత తీసుకురావటం ద్వారా తనను ఓడించాలని చూసారనీ చెప్పారు. సెనేటర్‌గా ఎన్నికైన 37 ఏళ్ల జేమ్స్ తలారికో మన రాహుల్‌గాంధీని గుర్తు తెస్తూ, విభజన రాజకీయాల స్థానంలో ప్రేమతో కూడిన రాజకీయాలను తేవాలని పిలుపునిచ్చారు. అలాగే, 39 ఏళ్ల సెనేటర్ జాన్ ఒసాఫ్ తన ప్రసంగంలో-- ఒకపక్క ప్రజలంతా పేదరికంలోకి కూరుకుపోతుంటే మరింత డబ్బు కూడబెడుతున్న కుబేరులను తీవ్రంగా విమర్శించారు. ఇవన్నీ మనకు ఇక్కడి పరిస్థితినే తలపిస్తాయి. అయితే గమనించాల్సిన అంశం ఒకటుంది. రిపబ్లికన్లు ఓడిపోవటానికి కారణం సమాజంలో చీలికలు తెచ్చిన ట్రంప్ విధానాలో, అతను మైనారిటీల పట్ల వెళ్లగక్కిన విద్వేషమో కాదు. అమెరికన్లకు నిజంగానే అలాంటి ధోరణి నచ్చకపోతే, వారు అసలు ట్రంప్‌ను ఎన్నుకునేవారే కాదు.

రిపబ్లికన్ల ఓటమికి ప్రధాన కారణం అక్కడి ద్రవ్యోల్బణం అని ఎన్నికల సర్వేలు చెప్తున్నాయి. అలాగే అమెరికా ఇరాన్‌తో చేస్తున్న ఎప్పటికీ గెలవలేని యుద్ధం కూడా మరో కారణం. అలాగే ప్రపంచంలోని పలు దేశాలపై ట్రంప్ విధించిన అర్థంపర్థంలేని సుంకాలు కూడా ద్రవ్యోల్బణ పరిణామాలకు దారితీశాయి. అక్కడ ఫలితాలను ప్రభావితం చేసిన కీలకమైన అంశాలు ఇవే. ఈ విషయాల్లో మన దేశం పరిస్థితి పూర్తిగా వేరు. మన దేశంలో ద్రవ్యోల్బణం ఇంకా అంతటి పెద్ద సమస్యగా మారలేదు. కుబేరుల ఆధిపత్యంపై ఇక్కడ కొంత అసంతృప్తి ఉన్న మాట నిజమే కానీ, అది ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే స్థాయికి ఇంకా వెళ్లలేదు. అలాగే మనం అమెరికా వలే గెలవలేని యుద్ధాలేమీ చేయడం లేదు.

ట్రంప్--మోదీల స్వభావాల్లో కూడా స్పష్టమైన తేడాలున్నాయి. ట్రంప్ విపరీతమైన అధికార మదంతో, అతిశయించిన స్వీయమోహంతో, చపలచిత్తంగా వ్యవహరించే ఒక విచిత్రమైన వ్యక్తి. మోదీ మాత్రం తెలివిగా ఆలోచిస్తారు, ఆచితూచి అడుగులు వేస్తారు, దీర్ఘకాలిక వ్యూహాలు పన్నుతారు. ఆయన పాలనకు వ్యతిరేకంగా నిరసనల నేపథ్యంలో ఆయన రాజకీయ కౌశలం కొంత మసకబారినట్టు కనిపిస్తే కనిపించవచ్చు. అయినప్పటికీ, మోదీ అత్యంత ప్రతికూలతల మధ్య కూడా ట్రంప్ కంటే వెయ్యిరెట్లు తెలివిగా వ్యవహరించగలరు.

ఉదాహరణకు, మధ్యంతర ఎన్నికల్లో తన పార్టీకి ఎలాంటి ఘోర పరాజయం ఎదురుకాబోతోందో గ్రహించడానికి ట్రంప్‌కి చాలా సమయం పట్టింది. కానీ మన దేశంలో మోదీ మాత్రం వచ్చే ఏడాది జరగబోయే ఉత్తరప్రదేశ్ ఎన్నికల గురించి నెలల ముందుగానే ఆలోచించడం మొదలుపెట్టారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను ఆ పదవిలో కొనసాగించడానికి ఆయన ఇంత గట్టిగా ప్రయత్నించడానికి ఒక కారణం ఇదే. ట్రంప్, మోదీల మధ్య తేడాను చూపించేవి మరో రెండు విషయాలు ఉన్నాయి. మొదటిది, ట్రంప్ ఎంత బెదిరింపుల వాతావరణాన్ని సృష్టించినప్పటికీ, అమెరికాలో ఇప్పటికీ నిజాలను వెల్లడించే ప్రధాన స్రవంతి వార్తా సంస్థలు సరిపడినన్ని ఉన్నాయి. కానీ మన దేశంలో దాదాపు ప్రధాన స్రవంతి మీడియా అంతా ప్రభుత్వానికి భయపడుతున్నది. ఇది ముఖ్యమైన తేడా. ఎందుకంటే, సరైన సమాచారం లేని ఓటర్లు ఎన్నికల సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోలేరు.

ఇక రెండు దేశాల మధ్య ఎన్నికల గణాంకాల వైవిధ్యాన్ని కూడా ఒకసారి పరిశీలిద్దాం. కమలా హారిస్‌పై గెలిచినప్పుడు ట్రంప్‌కు 49.8శాతం ఓట్లు వచ్చాయి. ప్రస్తుతం అమెరికాలో అత్యంత ప్రజాదరణ కోల్పోయిన అధ్యక్షుల్లో ఒకరైనప్పటికీ, ట్రంప్‌కు ఇప్పటికీ 34--35 శాతం మంది ఓటర్ల బలమైన మద్దతు ఉంది. అమెరికా ఎన్నికల లెక్కల్లో దాదాపు 50శాతం నుంచి ఇలా 34 శాతానికి పడిపోవడమన్నది చాలా పెద్ద క్షీణత. కానీ భారతదేశం లాంటి బహుళపార్టీ వ్యవస్థలో గెలుపునకు అవసరమైన ఓట్ల శాతం పూర్తిగా భిన్నం. మోదీకి ప్రజాదరణ గురించి ఎంత గొప్పలు పోయినా, బీజేపీకి సాధారణంగా 37--38శాతానికి మించి ఓట్లు రావు. అయినప్పటికీ, దాని ఓట్లు కొన్ని ప్రాంతాల్లో, ముఖ్యంగా హిందీ మాట్లాడే రాష్ట్రాల్లో, కేంద్రీకృతమై ఉండటంతో, మెజారిటీ లేదా దానికి చేరువలో స్థానాలను గెలుచుకుంటోంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లోనైతే ఓటమికి దారితీసే 35శాతం ఓట్లే బీజేపీకి వచ్చినప్పటికీ, ఆ పార్టీ మిత్రపక్షాల సహకారంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలదు. ఆ విధంగా అమెరికా ఎన్నికల వ్యవస్థతో పోలిస్తే మన ఎన్నికల వ్యవస్థ చాలా భిన్నం. ఇక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన ఓట్ల శాతం చాలా తక్కువ. గత సార్వత్రిక ఎన్నికలతో పోలిస్తే మోదీ ప్రజాదరణ ఇప్పుడు తగ్గి ఉండవచ్చు. కానీ అది మరీ ఘోరంగా తగ్గితే తప్ప బీజేపీ ఓట్ల శాతం 30శాతం దాకా పడిపోయే అవకాశం లేదు. ఆ స్థాయికి పడిపోతేనే బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు.

అందుకే, ట్రంప్‌తో పోల్చినప్పుడు బీజేపీకి ఇక్కడ పరిస్థితులు అనుకూలంగానే ఉన్నాయి (జ్ఞానేశ్ కుమార్ ఉన్నా లేకపోయినా). ప్రభుత్వంపై వ్యతిరేకతను మోదీ అధిగమించగలరని పైన చెప్పిన ఎన్నికల గణాంకాలే సూచిస్తున్నాయి. అయితే, వచ్చే రెండేళ్లలో పరిస్థితులు మరింత దిగజారితే మాత్రం లెక్కలు మారవచ్చు. ఆ అవకాశాన్ని కొట్టిపారేయలేం.

వైట్‌హౌస్‌లో ట్రంప్ దీపావళి..

అధ్యక్షుడికి ‘హనుమాన్ చాలీసా’ బహుమతి

వైట్‌హౌస్‌లో ఘనంగా దీపావళి వేడుకలు జరిపిన ట్రంప్

ఓవల్ ఆఫీస్‌లో దీపం వెలిగించి వేడుకలను ప్రారంభించిన అధ్యక్షుడు

ట్రంప్‌కు హనుమాన్ చాలీసాను బహూకరించిన వ్యాపారవేత్త విశాల్ గోండల్

పాల్గొన్న భారత రాయబారి, ప్రముఖ భారతీయ అమెరికన్ సీఈఓలు

భారత్-అమెరికా మైత్రి వర్ధిల్లాలని, చీకటిపై వెలుగు గెలవాలని ఆకాంక్ష



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైట్‌హౌస్‌లోని తన అధికారిక కార్యాలయం ఓవల్ ఆఫీస్‌లో దీపావళి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నిన్న జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ భారతీయ-అమెరికన్ పారిశ్రామికవేత్తలు, సీఈఓలు, ఆయన ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ స్వయంగా దీపం వెలిగించి వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకకు అమెరికాలోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ డైరెక్టర్ జయ్ భట్టాచార్య వంటి ప్రముఖులు హాజరయ్యారు. వీరితో పాటు మైక్రాన్ టెక్నాలజీ సీఈఓ సంజయ్ మెహ్రోత్రా, ఐబీఎం సీఈఓ అరవింద్ కృష్ణ, ప్రముఖ చెఫ్ వికాస్ ఖన్నా, సోషల్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ కమిషనర్ అర్జున్ మోదీ కూడా ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు. ట్రంప్‌కు హనుమాన్ చాలీసా బహూకరణఈ కార్యక్రమంలో ఒక ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. ప్రముఖ పారిశ్రామికవేత్త, జీఓక్యూఐఐ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు విశాల్ గోండల్, అధ్యక్షుడు ట్రంప్‌కు ‘హనుమాన్ చాలీసా’ పుస్తకాన్ని బహూకరించారు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ఎక్స్’ ద్వారా పంచుకున్నారు. “ధైర్యం, భక్తి, శక్తి కోసం కోట్లాది మంది పఠించే తులసీదాస్ రచించిన హనుమాన్ చాలీసాను అధ్యక్షుడికి బహుమతిగా ఇవ్వడం గౌరవంగా భావిస్తున్నాను” అని ఆయన పేర్కొన్నారు. దీపాలు వెలిగించినప్పుడు, భారత్-అమెరికా మధ్య స్నేహం వర్ధిల్లాలని, చీకటిపై వెలుగు విజయం సాధించాలని తాను ప్రార్థించినట్లు గోండల్ తెలిపారు. శాంతి, శ్రేయస్సు, ఆరోగ్యం ప్రపంచమంతటా వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ధల్లా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సీఈఓ రూబీ ధల్లా, న్యాక్ సిస్టమ్స్ వ్యవస్థాపకుడు రాజీవ్ శర్మ, కేశవం డీసీ ప్రెసిడెంట్ విశ్వజిత్ మల్లంపాటి వంటి పలువురు వ్యాపారవేత్తలు కూడా పాల్గొన్నారు. వైట్‌హౌస్‌లో దీపావళి వేడుకలను జరపడం 2003లో అప్పటి అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్ హయాంలో ప్రారంభమైంది. అయితే, 2009లో బరాక్ ఒబామా వైట్‌హౌస్‌లో స్వయంగా దీపం వెలిగించిన తొలి అధ్యక్షుడిగా నిలిచారు. అప్పటి నుంచి ఈ సంప్రదాయం కొనసాగుతోంది. ట్రంప్ హయాంలో ఈ వేడుకలను ఓవల్ ఆఫీస్‌లో నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

ఓట్ల చీలిక ఎవరికి దెబ్బ

లక్నో : యూపీలో భారతీయ జనతా పార్టీ రాజకీయ ఆధిపత్యానికి మునుపెన్నడూ లేనంతగా సవాళ్లు ఎదురవుతున్నాయి. జాతీయ భద్రత, బలమైన కేంద్ర నాయకత్వం ప్రధాన అజెండాగా సాగిన లోక్‌సభ ఎన్నికల్లోనే యూపీ ఓటర్లు బీజేపీకి ఊహించని షాక్ ఇవ్వడం పార్టీకి మేల్కొలుపుగా మారింది. దాదాపు దశాబ్ద కాలంగా అధికారంలో ఉన్న యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని డబుల్ ఇంజిన్ సర్కార్‌పై పాలనాపరమైన అసంతృప్తి క్షేత్రస్థాయిలో విస్తరిస్తోందన్న సంకేతాలు వెలువడుతున్నాయి. జాతీయ నినాదాలే పూర్తిస్థాయిలో ప్రభావం చూపలేకపోయిన తరుణంలో, పూర్తిగా స్థానిక, సామాజిక అంశాల చుట్టూ తిరిగే అసెంబ్లీ సమరంలో కమలనాథులకు పెను పరీక్ష తప్పేలా లేదు.యోగి ప్రభుత్వంపై పెరుగుతున్న అసంతృప్తికి ప్రధానంగా నిరుద్యోగం, ప్రభుత్వ ఉద్యోగ పరీక్షల పేపర్ లీకేజీలు, వ్యవసాయ సంక్షోభం, పెరిగిపోయిన ద్రవ్యోల్బణం వంటి క్షేత్రస్థాయి సమస్యలే ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. వీటికితోడు శాంతిభద్రతల పేరిట జరిగిన కొన్ని కఠిన చర్యలు, బుల్డోజర్ న్యాయం కొన్ని సామాజిక వర్గాల్లో భయాందోళనలను, వ్యతిరేకతను పెంచాయి. ముఖ్యంగా ఓబీసీ, దళిత వర్గాలలో ప్రభుత్వ ప్రాధాన్యతలపై తలెత్తిన అనుమానాలు బీజేపీ సాంప్రదాయ ఓటు బ్యాంకులో చీలిక తెచ్చాయి. మరోవైపు ప్రభుత్వ యంత్రాంగం , పార్టీ క్యాడర్ మధ్య సమన్వయ లోపం, మంత్రులు-ఉపముఖ్యమంత్రుల మధ్య తలెత్తిన అంతర్గత విభేదాలు కూడా పాలనపై ప్రభావం చూపుతున్నాయి.ఈ రాజకీయ శూన్యతను సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ అత్యంత చాకచక్యంగా తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. గతంలో ఉన్న కేవలం యాదవ-ముస్లిం సమీకరణ పరిధిని దాటి, ఆయన ప్రయోగించిన పీడీఏ వెనుకబడిన, దళిత, మైనారిటీ వర్గాలు సామాజిక ఫార్ములా క్షేత్రస్థాయిలో విస్తృత ఆదరణ పొందుతోంది. రాజ్యాంగ పరిరక్షణ, కులగణన, రిజర్వేషన్ల హక్కుల పరిరక్షణను ప్రధాన అజెండాగా మార్చి అఖిలేష్ నిరంతరం ప్రజల్లో ఉండటం సమాజ్‌వాదీ పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. బహుజన్ సమాజ్ పార్టీ ప్రభావం గణనీయంగా తగ్గడంతో, బీజేపీ వ్యతిరేక ఓటుకు ఎస్పీయే ఏకైక ప్రత్యామ్నాయంగా నిలవడం అఖిలేష్ రాజకీయ గ్రాఫ్‌ను భారీగా పెంచింది.అయితే రాబోయే రాజకీయ పోరులో బీజేపీని ఎదుర్కోవడం అఖిలేష్‌కు నల్లేరుపై నడకేమీ కాదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. యోగి ఆదిత్యనాథ్‌కు వ్యక్తిగతంగా ఉన్న బలమైన హిందుత్వ ఇమేజ్, బీజేపీకి ఉన్న పటిష్టమైన బూత్ స్థాయి నెట్‌వర్క్, కేంద్ర పథకాల లబ్ధిదారుల వర్గం ఇప్పటికీ కాషాయ పార్టీకి కొండంత అండగా ఉన్నాయి.

డొనాల్డ్ ట్రంప్‌కు కోర్టుల్లో గట్టి ఎదురుదెబ్బ

న్యూయార్క్ : అమెరికాలో మధ్యంతర ఎన్నికల వేళ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు కోర్టుల్లో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కాలిఫోర్నియాలో సుమారు 20 వేల వివాదాస్పద మెయిల్ బ్యాలెట్లను పక్కన పెట్టాలన్న ట్రంప్ ప్రభుత్వ ప్రయత్నాన్ని న్యాయస్థానాలు అడ్డుకున్నాయి. చివరకు అమెరికా సుప్రీంకోర్టు కూడా ట్రంప్ అభ్యర్థనను తిరస్కరించింది.కాలిఫోర్నియాలో సుమారు 20 వేల మంది ఓటర్లు అమెరికా పౌరులు కాకపోవచ్చని ట్రంప్ ప్రభుత్వం అనుమానం వ్యక్తం చేసింది.వీరు ఓటు వేయడానికి అర్హులు కాదని అమెరికా న్యాయశాఖ ఆరోపించింది.ఈ ఓటర్లకు సంబంధించిన బ్యాలెట్లను వెంటనే పక్కన పెట్టాలని రాష్ట్ర ఎన్నికల అధికారులను కోరింది.ట్రంప్ సర్కార్ ఆరోపణలపై కాలి ఫోర్నియా ప్రభుత్వం అభ్యంతరం తెలిపింది. దీనికి కాలిఫోర్నియా పలు అంశాలను లేవనెత్తింది. ఇందులో..కాలిఫోర్నియాలో ఇప్పటికే ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది.లక్షలాది మంది ఓటర్లు తమ బ్యాలెట్లను తిరిగి పంపించారు.ట్రంప్ ప్రభుత్వం ఇచ్చిన జాబితాలో అనేక తప్పులున్నాయని కాలిఫోర్నియా అధికారులు వాదించారు.ఆ జాబితాలో అమెరికా పౌరులు, ఓటరు నమోదును క్రియాశీలంగా కొనసాగించని వ్యక్తులు కూడా ఉన్నారని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు గంధం నాగేశ్వరరావు జన్మదినం సందర్భంగా బద్దిపోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



- అమ్మవారి ఆశీస్సులు పొందిన బీఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు..
నాగేశ్వరరావుకు జన్మదిన శుభాకాంక్షలు

రామంతాపూర్, నవంబర్ 7 (మన మీ వార్త):

రామంతాపూర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు గంధం నాగేశ్వరరావు జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం బద్దిపోచమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నాగేశ్వరరావు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం జన్మదిన వేడుకల సందర్భంగా నాగేశ్వరరావుకు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి





ఎదగాలని, ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు బీఆర్ఎస్ నాయకులు కొప్పు నర్సింగ్ రావు, తూట్ నరసింహ, శ్రీకాంత్ గౌడ్, అలె రమేష్, మహేందర్, మందపాటి శ్రీనివాస్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్

- చీకట్లను తొలగించి వెలుగులు నింపే దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో సరికొత్త ఆనందాలను తీసుకురావాలి

చిల్కానగర్, నవంబర్ 7 (మన మీ వార్త):

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా ఉమ్మడి చిల్కానగర్, బీరప్పగడ్డ డివిజన్ల ప్రజలతో పాటు ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ దీపావళి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దీపావళి అంటే కేవలం దీపాల పండుగ మాత్రమే



కాదని, చీకటిపై వెలుగు, చెడుపై మంచి, నిరాశపై ఆశ సాధించిన విజయానికి ప్రతీక అని పేర్కొన్నారు. చీకట్లను తొలగించి ప్రతి ఇంటా వెలుగులు నింపే ఈ పవిత్ర పండుగ ప్రజలందరి జీవితాల్లో కొత్త ఆశలు, సరికొత్త ఆనందాలు, అభివృద్ధి అవకాశాలను తీసుకురావాలని ఆకాంక్షించారు.
ప్రతి ఇంటా సిరిసంపదలు వెల్లివిరియాలని, కుటుంబ సభ్యులందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని కోరుకున్నారు. ప్రతి ఒక్కరి అడుగులో విజయం, ప్రతి క్షణంలో ఆనందం నిండాలని, ప్రజలందరూ ఐకమత్యంతో, పరస్పర ప్రేమాభిమానాలతో పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు, సౌభాగ్యం, విజయాలను నింపాలని బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆకాంక్షించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే మా ప్రధాన లక్ష్యం -- ప్రజల వద్దకే నాయకులు

- ఎమ్మెల్సీ చినమైల్ అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గోదావరి

పటాన్‌చెరు: నవంబర్ 07మీ వార్త ప్రతినిధి

పటాన్‌చెరు నియోజకవర్గంలోని పటాన్‌చెరు డివిజన్ మరియు జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని బండ్లగూడ గ్రామం, శాంతినగర్, సీతారాం నగర్ కాలనీలలో సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి కోల్కూరి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మార్నింగ్ కార్యక్రమంలో బీరంగూడ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ చినమైల్ అంజిరెడ్డి గారు, సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు ఆయా కాలనీలలో పర్యటించి స్థానిక ప్రజలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో సమావేశమై ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత రోడ్లు, వీధి దీపాలు, పార్కుల అభివృద్ధి, పారిశుద్ధ్యం తదితర సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.
ఎమ్మెల్సీ చినమైల్ అంజిరెడ్డి గారు మాట్లాడుతూ: "ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండాలి. కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను





క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలి. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే మా లక్ష్యం."
జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ:
"భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పనిచేస్తుంది. ప్రతి కాలనీలో ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి. ప్రజలకు అండగా ఉంటూ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి."
జిల్లా ప్రధాన కార్యదర్శి కోల్కూరి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ:
"ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి కృషి చేయడం మా మార్నింగ్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలి."
బీరంగూడ డివిజన్ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ:
"ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి నాయకులంతా నేరుగా కాలనీలకు రావడం ఎంతో అభినందనీయం. బండ్లగూడ, శాంతినగర్, సీతారాం నగర్ కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, పార్కుల అభివృద్ధి వంటి సమస్యలను గుర్తించాం. ప్రజల అవసరాలను సంబంధిత నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తాం. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే మా ప్రధాన కర్తవ్యం."అనంతరం పార్టీ కార్యకర్త ఇంట్లో నాయకులు, కార్యకర్తలతో కలిసి అల్పాహారం స్వీకరించి ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అంజిబాబు, జేపీ కాలనీ డివిజన్ అధ్యక్షులు ప్రసాద్ యాదవ్, రాము, సుజాత, వివిధ కాలనీల సొసైటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దళితులపై దాడులపై జాతీయ ఎస్సీ కమిషన్ నోటీసులు దళితులపై దాడులపై సమగ్ర విచారణకు ఆదేశం



- మెదక్ కలెక్టర్‌కు జాతీయ ఎస్సీ కమిషన్ నోటీసులు
- కొనాయిపల్లి సహా పలు గ్రామాల్లో దాడులపై ఫిర్యాదుకు స్పందన...బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీబీఎఫ్, ఏబిఎస్ఎం నాయకుల డిమాండ్

తూప్రాన్ మెదక్ నవంబర్ 7 మన మీ వార్త ప్రతినిధి.

మెదక్ జిల్లాలోని పలు గ్రామాల్లో బతుకమ్మ,దసరా పండుగల సందర్భంగా దళితులపై జరిగిన దాడులపై చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ కమిషన్ మెదక్ జిల్లా కలెక్టర్‌కు నోటీసులు జారీ చేసిందని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్, మెదక్ జిల్లా ఏబిఎస్ఎం అధ్యక్షులు పెద్దింటి సత్యం, తూప్రాన్ డివిజన్ డీబీఎఫ్ అధ్యక్షులు పంచమి చంద్రము తెలిపారు.



ఇటీవల మెదక్ జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులపై దళిత బహుజన ఫ్రంట్ నాయకులు జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన కమిషన్ మెదక్ జిల్లా కలెక్టర్‌కు నోటీసులు జారీ చేసిందని వారు వెల్లడించారు. జిల్లాలో దళితులపై జరిగిన దాడుల ఘటనలపై సమగ్ర విచారణ జరిపి, పూర్తి నివేదిక సమర్పించాలని కలెక్టర్‌ను కమిషన్ ఆదేశించినట్లు తెలిపారు.
మనోహరాబాద్ మండలం కొనాయిపల్లిలో దళితులపై గ్రామ సర్పంచ్ మన్నె కళ్యాణ్ దాడికి పాల్పడినప్పటికీ పోలీసులు నామమాత్రపు కేసులు మాత్రమే నమోదు చేశారని జాతీయ ఎస్సీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లినట్లు శంకర్, పెద్దింటి సత్యం, పంచమి చంద్రములు పేర్కొన్నారు. ఈ ఘటనతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో దళితులపై జరిగిన దాడుల వివరాలను కమిషన్‌కు సమర్పించిన ఫిర్యాదులో పొందుపరిచినట్లు తెలిపారు.



మనోహరాబాద్ మండలం కూచారంలో దళిత సర్పంచ్‌పై,తూప్రాన్ మండలం కిష్టాపూర్, వెంకటాయపల్లి గ్రామాల్లో, శివ్వంపేట మండలం నవాబుపేటలో, హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలో, వెల్దుర్తి మండలం ఏదులపల్లిలో బతుకమ్మ,దసరా వేడుకల సందర్భంగా ఆధిపత్య వర్గాలు దళితులపై దాడులకు పాల్పడ్డాయని వారు ఆరోపించారు.
జిల్లాలో దళితులపై దాడులకు పాల్పడిన వారిపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పి. శంకర్,పెద్దింటి సత్యం,పంచమి చంద్రములు డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

భూపాలపల్లి నుంచి టేకుమట్లకు బస్సు సౌకర్యం కల్పించాలి

- సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ డిమాండ్

టేకుమట్ల నవంబర్ 7 (మన మీ వార్త)



భూపాలపల్లి జిల్లా కేంద్రం నుంచి టేకుమట్ల మండల కేంద్రానికి నిత్యం బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఐ ఎంఎల్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూపాలపల్లి జిల్లా కేంద్రం నుంచి టేకుమట్ల మండలానికి వెళ్లే ప్రజలు సరైన రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, కూలీలు, మహిళలు వివిధ పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు ప్రైవేట్ వాహనాలపై ఆధారపడాల్సి వస్తోందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, ఇతర అవసరాల కోసం జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రజలకు బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల సమయం, డబ్బు వృథా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించి భూపాలపల్లి నుంచి టేకుమట్ల మండల కేంద్రానికి ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా అవసరాలను గుర్తించి అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని టేకుమట్ల మండల ప్రజలకు నిత్యం బస్సు సౌకర్యం అందుబాటులోకి తీసుకురావాలని మారపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు.

విజేత హైస్కూల్లో ఘనంగా ముందస్తు దీపావళి సంబరాలు

నర్సాపూర్ మీ వార్త ప్రతినిధి నవంబర్ (7):



నర్సాపూర్ విజేత హై స్కూల్లో ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని



దీపావళి పండుగ విశిష్టతను తెలియజేస్తూ వివిధ కార్యక్రమాలను నిర్వహించారు.
ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ దీపక్ దాస్ మాట్లాడుతూ,దీపావళి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని,ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపే పండుగ అని తెలిపారు. విద్యార్థులు పర్యావరణానికి హాని కలిగించని విధంగా కాలుష్య రహిత దీపావళిని జరుపుకోవాలని సూచించారు.
విద్యార్థులకు పండుగ ప్రాముఖ్యతను వివరించి, సంతోషంగా,సురక్షితంగా దీపావళి జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు ఎత్తివేతకై నవంబర్ 15 నుండి రిలే నిరసన దీక్షలు - జేఏసీ చైర్మన్ షేక్ షావలి ప్రకటన



జవహర్ నగర్ , నవంబర్ 07:(వార్త ప్రతినిధి)

జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్యపై జరిగిన మీడియా సమావేశంలో జేఏసీ చైర్మన్ షేక్ షావలి కీలక ప్రకటన చేశారు. డంపింగ్ యార్డును పూర్తిగా ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 15 నుండి రిలే నిరసన దీక్షలు చేపడుతున్నట్లు ప్రకటించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జేఏసీ చేపట్టిన ప్రజా ఆందోళన వల్లే ఎంపీ ఈటల రాజేందర్ పాదయాత్ర, డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ అఖిలపక్ష సమావేశాలు జరిగాయని అన్నారు. ప్రజలు రోడ్డుపైకి రాకపోతే నాయకులు కదిలేవారు కాదని, ఇది తమ పోరాటానికి దక్కిన తొలి విజయమని పేర్కొన్నారు. జేఏసీ ఏ పార్టీకి వ్యతిరేకం కాదని, ఏ నాయకుడికి అనుకూలం కాదని, 30 గ్రామాలకు చెందిన 40 లక్షల మంది ప్రజల ఆరోగ్యం కోసమే ఈ పోరాటమని స్పష్టం చేశారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



ఖానాపురం, నవంబర్ 7(మల్లేష్ మీవార్త ప్రతినిధి) :

ఖానాపురం మండలం మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన మంచే బాలరాజు యాదవ్ ఇటీవల అనుమానాస్పదంగా మృతి చెందాడు. కాగా నర్సంపేట ఏఎంసీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, ఖానాపురం సొసైటీ చైర్మన్ వల్లె శ్రీనివాస్ యాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబాన్ని పరిస్థితులను అడిగి తెలుసుకుని మనోధైర్యం కల్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఖానాపురం సొసైటీ డైరెక్టర్లు శివరాత్రి వెంకన్న, జటంగి నాగరాజు, రంగాపురం సర్పంచ్ పిండి అనూష-కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొంత శ్రీను, మండల పార్టీ సహాయ కార్యదర్శి మేకల వరదయ్య, మనుబోతులగడ్డ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె. కమాలుద్దీన్, బొమ్మగాని నవీన్ గౌడ్, మోహన్ నాయక్, పిలిగిల్ల నాగరాజు యాదవ్, వార్డు సభ్యుడు ఆబోతు రవికుమార్ యాదవ్, మనుబోతులగడ్డ మాజీ సర్పంచ్ భూక్య నరసింహ నాయక్ , పోలు శ్రీను, కుంచం వెంకన్న, ఎండి మహబూబ్ పాషా, ఓర్సు సంపత్, శివరాత్రి యాకయ్య, ఎస్.కె. యాకూబ్ పాషా, వల్లెపు సాయిలు, ఎస్.కె. సైదులు, వల్లెపు నవీన్, వల్లెపు కృష్ణ, వేల్పుల కృష్ణ, బొంత శ్రీను, ఎస్.కె. కరీంపాషా తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీ రామ్ జీ పథకంపై మేట్ లకు శిక్షణ, నమోదు కార్యక్రమం

ఖానాపురం నవంబర్ 7(మల్లేష్ మీవార్త ప్రతినిధి) :



ఖానాపురం మండల కేంద్రంలోని రైతు వేదికలో వికసిత్ భారత్ -- గ్రామీణ ఉపాధి మరియు జీవనోపాధి హామీ (జీ రామ్ జీ) పథకంలో భాగంగా మేట్ లకు శిక్షణ, నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మేట్ లకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో శిక్షణ అందించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ వి. అద్వైత, ఏపీఓ కె. సునీత, ఈసీ అరుణ్ కుమార్, సాంకేతిక సహాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ అద్వైత మాట్లాడుతూ, గ్రామాల్లో కూలీలను పనులకు తీసుకురావడంలో మేటీలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. గ్రామ ప్రజలతో సమన్వయం చేసుకుంటూ కూలీలు పనుల్లో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించాలని తెలిపారు. స్మార్ట్‌ఫోన్ వినియోగంపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు ఎన్ ఎమ్ ఎమ్ ఎస్ యాప్ ద్వారా హాజరు నమోదు చేసే విధానంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.

అలాగే కూలీలకు పనుల కొలతల ఆధారంగా పని చేసే విధానాన్ని వివరించి, నాణ్యతతో కూడిన పనులు చేపట్టేలా మార్గనిర్దేశం చేయాలని సూచించారు. మేటీల సమన్వయం, చొరవ, కృషితో కూలీల పనితీరును మెరుగుపరిచి, రోజువారీ వేతనాన్ని గరిష్ఠంగా రూ.308 వరకు పొందేలా కృషి చేయాలని ఎంపీడీఓ పిలుపునిచ్చారు.

గ్రామీణ ఉపాధి పనుల నిర్వహణలో మేటీలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, కూలీలకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు.

దీపావళి పండుగ ప్రతి ఇంట సంతోషాలు సిరిసంపదలు వెల్లివిరియాలి -కత్తి వెంకట్ రెడ్డి

- సంబరాలు సరే.. జాగ్రత్తలు మరవొద్దు!పిల్లల భద్రతే ముఖ్యం.. టపాసుల వేళ అప్రమత్తత అవసరమని సెటిలర్స్ ఫోరం అధ్యక్షుడు కత్తి వెంకట్ రెడ్డి సూచన!

- పెద్దల పర్యవేక్షణలోనే టపాసులు కాల్చేలా చూడాలని పిలుపు.

బోడుప్పల్ సర్కిల్ నవంబర్ 07(మన మీ వార్త)



బోడుప్పల్ సర్కిల్ సెటిలర్స్ ఫోరం అధ్యక్షుడు కత్తి వెంకట్ రెడ్డి ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి వేడుకలను ఆనందోత్సాహాలతో, సురక్షితంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా కత్తి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. దీపావళి సందర్భంగా టపాసులు కాల్చేటప్పుడు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

ముఖ్యంగా చిన్నపిల్లలను టపాసులకు దూరంగా ఉంచాలని, పెద్దల పర్యవేక్షణలోనే బాణసంచా కాల్చేలా చూడాలని కోరారు.నిర్లక్ష్యంగా టపాసులు కాల్చడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, పర్యావరణానికి హాని కలగకుండా, ప్రతి కుటుంబం సంతోషంగా దీపావళి జరుపుకోవాలని కత్తి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు.దీపావళి పండుగ సందర్భంగా ప్రతి ఇంటా సంతోషాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. పండుగ వేళ ప్రమాదాలకు తావివ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించి, కుటుంబ సభ్యులతో కలిసి సురక్షితమైన దీపావళిని జరుపుకోవాలని కత్తి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

జిల్లా స్థాయి ఆర్చరీ పోటీల్లో సత్తా చాటిన చామల లక్ష్మీ అభయ రెడ్డి

- మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా స్థాయి అండర్-14 ఆర్చరీ పోటీల్లో చామల లక్ష్మీ అభయ రెడ్డి అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది.

బోడుప్పల్ సర్కిల్ నవంబర్07(మనమీ వార్త):-





ఉప్పల్‌లోని మెరిడియన్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న లక్ష్మీ అభయ రెడ్డి, అండర్-14 విభాగంలో తన ప్రతిభను చాటుతూ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించింది.
ఈ సందర్భంగా ఆమె కోచ్ శ్రావంతి విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. మెరిడియన్ పాఠశాల యాజమాన్యం సైతం ఆమె విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించింది.
చిన్న వయసులోనే ఆర్చరీ క్రీడలో అసాధారణ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో స్వర్ణ పతకం సాధించడం పట్ల పలువురు క్రీడాభిమానులు, స్థానికులు అభినందనలు తెలియజేస్తున్నారు.
రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ రాణించి పాఠశాలకు, జిల్లాకు మరింత గుర్తింపు తీసుకురావాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

ఎనుమాముల ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

మన మీ వార్త నవంబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



నెలవారీ తనిఖీ షెడ్యూల్‌లో భాగంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద శనివారం ఎనుమాముల మార్కెట్ యార్డ్‌లోని ఈవీఎం (జుఎవీ) గోదామును తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా గోదాంలో భద్రపరిచిన ఈవీఎంల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థ, ప్రవేశ నియంత్రణ చర్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే గోదాం వద్ద అమలులో ఉన్న భద్రతా ప్రమాణాలు, రికార్డుల నిర్వహణను సమీక్షించారు.
ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా భారత ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.
ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్ వరంగల్ తహసీల్దార్ శ్రీకాంత్, ఎన్నికల విభాగ అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంగపుత్ర ఆత్మగౌరవ భవనానికి రూ.3 కోట్ల నుంచి రూ.5 కోట్లకు నిధుల పెంపు

- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకుడు తవిడబోయిన గిరిబాబు

రామంతాపూర్, నవంబర్ 7 (మన మీ వార్త):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉప్పల్ భగాయత్‌లో బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించడంలో భాగంగా గంగపుత్ర ఆత్మగౌరవ భవనానికి కేటాయించిన నిధులను రూ.3 కోట్ల నుంచి రూ.5 కోట్లకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల గంగపుత్ర సంఘం హర్షం వ్యక్తం చేసింది.గంగపుత్ర ఆత్మగౌరవ భవన నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం జీఓ నంబర్ 34, తేదీ 02-11-2026 ద్వారా రూ.5 కోట్ల నిధులు కేటాయించడం పట్ల రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ కార్పొరేటర్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తవిడబోయిన గిరిబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యంగా నిధుల పెంపునకు కృషి చేసిన మెట్టు సాయికుమార్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

గంగపుత్ర సమాజ ఆత్మగౌరవానికి ప్రతీకగా ఉప్పల్ భగాయత్‌లో నిర్మించనున్న ఈ భవనం రాబోయే తరాలకు ఐక్యత, అభివృద్ధికి చిహ్నంగా నిలుస్తుందని గిరిబాబు ఆకాంక్షించారు. బీసీ కులాల అభ్యున్నతికి, సామాజిక గౌరవానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు.

పాకాల సరస్సులో విషాదం ఇద్దరు పిల్లలతో తల్లి ఆత్మహత్య

ఖానాపురం నవంబర్ 7(మీ వార్త ప్రతినిధి) :



వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని పాకాల సరస్సులో విషాద ఘటన చోటుచేసుకుంది. ఇద్దరు చిన్నారులతో కలిసి ఓ తల్లి సరస్సులో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

వివరాల్లోకి వెళితే.. గీసుకొండ మండలం ఎలుకుర్తి హవేలీ గ్రామానికి చెందిన మమత, అదే గ్రామానికి చెందిన ఈరెల్లి సుమన్‌ను కులాంతర వివాహం చేసుకుంది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. అయితే కొంతకాలంగా భర్త సుమన్ మరో మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నట్లు తెలిసింది.వారం రోజుల క్రితం గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించినప్పటికీ కుటుంబ కలహాలు సద్దుమణగలేదని సమాచారం. దీంతో మనస్తాపానికి గురైన మమత(30) తన ఇద్దరు పిల్లలు హారిని(6), హారిక (4)లు కలిసి శనివారం ఉదయం పాకాల సరస్సుకు చేరుకుంది. టికెట్ తీసుకుని బోటింగ్ ప్రాంతానికి వెళ్లిన ఆమె అక్కడే ఆత్మహత్యకు పాల్పడినట్లుగా తెలుస్తోంది.

పాఖాల సరస్సు ఘటనలో కొనసాగుతున్న పోలీసుల విచారణ

పాఖాల సరస్సులో ఇద్దరు చిన్నారులతో కలిసి తల్లి మమత ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటనపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఘటనకు దారితీసిన పరిస్థితులు, కుటుంబ కలహాల నేపథ్యంలో చోటుచేసుకున్న పరిణామాలపై ఆరా తీస్తున్నారు.గీసుకొండ మండలం ఎలుకుర్తి హవేలీ గ్రామానికి చెందిన మమత తన ఇద్దరు ఆడపిల్లలతో కలిసి పాకాల సరస్సులో ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. భర్తతో కుటుంబ కలహాలే ఘటనకు కారణమని ప్రాథమికంగా భావిస్తున్నప్పటికీ, పూర్తి వివరాలు పోలీసుల విచారణలో వెల్లడికావాల్సి ఉంది.ఘటనకు సంబంధించి ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, దుగ్గొండి సీఐ శంకరయ్య, ఖానాపురం ఎస్ఐ రామ్మోహన్ ఇప్పటికే వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యులు, స్థానికుల నుంచి సమాచారం సేకరిస్తూ ఘటనకు సంబంధించిన అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.
పోలీసుల విచారణ పూర్తయితే ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

దీపావళి పండుగ సందర్భంగా కౌకూర్ స్మశానవాటికల్లో ప్రత్యేక ఏర్పాట్లు

- మైనంపల్లి హనుమంతరావు, తుడిమెళ్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో చర్యలు

కౌకూర్ , నవంబర్ 07:(వార్త ప్రతినిధి)



దీపావళి పండుగ సందర్భంగా స్వర్గస్థులైన తమ కుటుంబ సభ్యులు, ఆత్మీయులకు పూజలు నిర్వహించడం, వారి జ్ఞాపకాలను స్మరించుకోవడం మన సంస్కృతి, సంప్రదాయంలో ఒక ముఖ్యమైన భాగం. ఈ పండుగను ప్రజలు పెద్ద పండుగగా భావించి భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు.

ఈ నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నాయకత్వంలో, యాప్రాల్ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు తుడిమెళ్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో కౌకూర్ ప్రాంతంలోని స్మశానవాటికల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

స్మశానవాటికల్లో పేరుకుపోయిన పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలను జేసీబీ సహాయంతో పూర్తిగా తొలగించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బంది లేకుండా సులభంగా నడిచేందుకు వీలుగా నడక దారులను చదును చేసి ఏర్పాటు చేశారు.
అంతేకాకుండా రాత్రి వేళల్లో వెలుతురు కోసం ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో దీపావళి రోజున తమ పెద్దల సమాధుల వద్దకు వచ్చే కుటుంబ సభ్యులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నారు.



ఈ కార్యక్రమానికి సహకరించిన మల్కాజిగిరి జోన్ జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ IAS, వీవీజ ఇంజనీరింగ్ విభాగం SE లక్ష్మణ్, ణజు పద్మలత, AE సత్యలక్ష్మి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, ఎలక్ట్రికల్ ణజు కవిత నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో యాప్రాల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శివరాజ్, గోమారం అంజిరెడ్డి, అలీ మల్లేష్, అలీ పండు, గోమారం ప్రభాకర్ రెడ్డి, సమాల రామ్ రెడ్డి, చిట్టి రెడ్డి, రాజ్ కుమార్ తదితర కాంగ్రెస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.
ప్రజల సౌకర్యం, సామాజిక బాధ్యత మరియు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఇటువంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని ఈ సందర్భంగా తుడిమెళ్ల మల్లికార్జున్ తెలిపారు.

ఆరోగ్యానికి ఆయుర్వేదానికి అధిపతి శ్రీ ధన్వంతరి..





- జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు కురుమిళ్ళ శ్రీనివాస్ నాయి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా నవంబర్ 7 మన మీ వార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంఘ సభ్యులతో కలిసి నాయి బ్రాహ్మణ కుల దైవం అయినటువంటి శ్రీ ధన్వంతరి వేడుకలు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించిన జిల్లా అధ్యక్షులు కురుమిళ్ళ శ్రీనివాస్ నాయి (కౌన్సిలర్). ధన్వంతరి చిత్రపటానికి పాలాభిషేకం పువ్వుల మాల వేసి దూప దీప నైవేద్యాలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ ధన్వంతరి అంటే ఆరోగ్యానికి ఆయుర్వేదానికి అధిపతి అమృత కలశంతో ఉద్భవించి ఆరోగ్యాన్ని ప్రసాదించే దైవం అని అన్నారు. ధన్వంతరి ఆశీస్సులు జిల్లా నాయి బ్రాహ్మణ కుటుంబాలపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించారు. ధన్వంతరి జయంతి వేడుకలు జిల్లాలోని అన్ని మండలాలలో నిర్వహించాలని నాయి బ్రాహ్మణ సోదరులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దాగం సంతోష్, ఉపాధ్యక్షులు విజయగిరి నరేష్,కోశాధికారి తంగళ్ళపల్లి జ్ఞానేందర్, సహాయ కార్యదర్శి సుదర్శన్, స్పోక్ పర్సన్ మురారి సదానందం, గౌరవ అధ్యక్షులు దుబ్బాక సంపత్, ములకనూరి బిక్షపతి, పట్టణ అధ్యక్షులు పందిళ్ళ రమేష్, ముత్యాల రవి, భూపాలపల్లి మండల అధ్యక్షులు మంతెన భూమయ్య, జిల్లా నాయకులు చెన్న సంపత్, మాదాసు రాజశేఖర్, ముత్యాల శ్రీనివాస్, మురారి శంకర్,చెన్న అశోక్, మహిళ నాయకులు మాదాసు తిరుపతమ్మ మరియు తదితరుల నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

విద్యుత్ తీగలు అమర్చి వ్యక్తి మృతికి కారణమైన ముగ్గురు నిందితుల అరెస్ట్

ఖానాపురం నవంబర్ 7 (మీ వార్త ప్రతినిధి) :

అడవి పందుల వేట కోసం అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేయడంతో వ్యక్తి మృతికి కారణమైన ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఖానాపురం ఎస్ ఐ గుగులోత్ రామ్మోహన్ తెలిపారు.

ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం.. ఖానాపురం మండలం మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన మంచే బాలరాజు (34) అక్టోబర్ 30, 2026న అదృశ్యమైనట్లు బాలరాజు భార్య సునిత ఫిర్యాదు చేశారు. అదే రోజు సాయంత్రం 3.30 గంటలకు మనుబోతులగడ్డ శివారులోని సంగెం కాలువలో బాలరాజు మృతదేహం లభించింది.

కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు సంఘటన జరిగిన ప్రాంతంలోని నెట్‌వర్క్ టవర్ డేటాను సేకరించి, అనుమానితులను గుర్తించి విచారించారు. విచారణలో బండమీదిమామిడి తండాకు చెందిన బోడ శ్రీను (35), జరుపుల శివాజీ (25), బోడ లక్పతి (30)లు నేరానికి పాల్పడినట్లు వెల్లడైంది. నిందితులు అక్టోబర్ 29న రాత్రి 7 గంటల సమయంలో ఎం.డి. రజాక్ వ్యవసాయ పొలం వద్ద అడవి పందుల కోసం సుమారు 100 మీటర్ల మేర బైండింగ్ వైరు ఏర్పాటు చేసి, సర్వీస్ వైరు ద్వారా విద్యుత్ సరఫరా చేసినట్లు విచారణలో వెల్లడైంది.



అదే రాత్రి అటుగా వెళ్తున్న మంచే బాలరాజు విద్యుత్ తీగలకు తగిలి మృతి చెందినట్లు నిందితుల వాంగ్మూలంలో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. ఈమేరకు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి విద్యుత్ సరఫరా కోసం ఉపయోగించిన బైండింగ్ వైర్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.అడవి జంతువుల వేట కోసం అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేయడం ప్రాణాంతకమని, ఇలాంటి చర్యలకు పాల్పడవద్దని చట్టరిత్యా నేరమని పోలీసులు హెచ్చరించారు.

కలెక్టర్ కు ఎంప్లాయీస్ జేఏసీ, టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో దీపావళి శుభాకాంక్షలు

(మన మీ వార్త న్యూస్) : నవంబర్ 07, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-





దీపావళి పండుగను పురస్కరించుకొని జిల్లా ఎంప్లాయీస్ జేఏసీ, టీఎన్జీవోస్ ప్రతినిధులు పలువురికి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కేంద్రంలో నిజామాబాద్ శనివారం ఈ కార్యక్రమం నిర్వహించారు.

కలెక్టర్ ఇలా త్రిపాఠికి..ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు సుమన్ కుమార్, కార్యదర్శి శ్రీ నేతికుంట శేఖర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠిని కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు) భుజంగరావు, మరో అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) రాజారెడ్డి, డీఆర్వో గీతను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి నిరంజన్ గౌడ్, ఉపాధ్యక్షుడు శివకుమార్ గౌడ్, జాఫర్ హుస్సేన్, అర్బన్ సెక్రెటరీ మారుతి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దీపావళి శుభాకాంక్షలు తెలిపిన సొసైటీ చైర్మన్ వల్లె శ్రీనివాస్

ఖానాపురం (మల్లేష్ మీ వార్త ప్రతినిధి) :



సొసైటి సంఘ సభ్యులకు ,పాలకవర్గానికి రైతాంగానికి , అధికారులకు ,ప్రజాప్రతినిధులకు ప్రజానీకానికి ఖానాపురం సొసైటీ చైర్మన్ వల్లె శ్రీనివాస్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, సుఖసంతోషాలు, ఆయురారోగ్యం, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామని, ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని అన్నారు.అందరికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు.

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు

- లబ్ధిదారులతో పండుగ సంబరాలు

నవంబర్ 8,11,2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త



భూపాలపల్లి జయశంకర్ జిల్లా రేగొండ మండలం దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారులు దీపాలు వెలిగించి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు ఇచ్చిన పిలుపు మేరకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఇంటా వెలుగులు నిండాలని ఆకాంక్షించారు.

ఇందిరమ్మ ఇల్లు పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే కాకుండా, వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపే సంక్షేమ పథకమని పేర్కొన్నారు. ఈ దీపావళి ప్రతి ఇందిరమ్మ ఇంట్లో ఆనందం, సంతోషం, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట సంబంధిత అధికారులు, మండల పార్టీ నాయకులు ,మాజీ ప్రజాప్రతినిధులు ,స్థానిక ప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

నాణ్యత లోపంగా సిసి రోడ్డు నిర్మాణం

- క్యూ సి అధికారులకు ఫిర్యాదు చేసిన బి .ఆర్.ఎస్ నాయకులు
- కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి
- బిల్లులు నిలిపివేసి ప్రజాధనాన్ని వృధా చేయకుండా కాపాడాలి

నవంబర్ 8,11,2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త



భూపాలపల్లి జయశంకర్ జిల్లా రేగొండ నిర్మాణంలో నాణ్యత పాటించకుండా స్వలాభం కోసం ఇష్టరాజ్యంగా సీసీ రోడ్డు నిర్మించారని రేగొండ మండలం పెద్దపల్లి గ్రామ ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు క్యూసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. శనివారం బిఆర్ఎస్ నాయకులు పసుల రత్నాకర్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం 20 లక్షల రూపాయలను మంజూరు చేయగా కాంట్రాక్టర్లు నాణ్యత లోపంగా రోడ్డు నిర్మించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రెండు నెలలకే రోడ్డు కుంగిపోతుందని, పగుళ్లు చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వలాభాపేక్షతో సదర్ కాంట్రాక్టర్ ఇసుక కంకర సిమెంట్ వాడకుండానే నాణ్యత లోపంగా రోడ్డు నిర్మించాలని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు నాణ్యత ప్రమాణాలను పరిశీలించి రోడ్డు నిర్మించిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. బిల్లులు నిలిపివేసి ప్రజాధనాన్ని వృధా కాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సకినాల రవీందర్, వార్డు సభ్యులు అంబటి కార్తీక్, నాయకులు బోధసు రాజు, గుర్రం రమేష్ తది తరులు పాల్గొన్నారు.



అల్మాస్గూడలో క్రైస్తవ మహిళల అరెస్టులు అప్రజాస్వామికం

- మహిళలపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్.. పోలీసుల తీరుపై క్రైస్తవ సంఘాల ఆగ్రహం

హైదరాబాద్, నవంబర్ 7 (మన మీ వార్త)





అల్మాస్గూడలో క్రైస్తవ మహిళలపై దాడికి పాల్పడిన మతోన్మాదులపై సరైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయకుండా, నిందితులకు వెంటనే బెయిల్ వచ్చేలా పోలీసులు వ్యవహరించడాన్ని నిరసిస్తూ ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు పెట్టిన ఏంజెల్ ఆధ్వర్యంలో క్రైస్తవ మహిళలు నిరసన కార్యక్రమం నిర్వహించారు.మహిళలపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అల్మాస్గూడ చౌరస్తాలో క్రైస్తవ సంఘాల మహిళలు శాంతియుతంగా నిరసన చేపట్టారు. అయితే నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలను మీర్‌పేట, బాలాపూర్ పోలీసులు అరెస్టు చేయడాన్ని ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ తీవ్రంగా ఖండించింది.మహిళలపై దాడులకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం, అందుకు విరుద్ధంగా నిందితులకు పోలీసుల ద్వారా సహకారం అందిస్తోందని క్రైస్తవ, దళిత, మహిళా సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత మహిళలకు న్యాయం చేయాలని, దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అరెస్టయిన మహిళలు:

బెట్టినా లంక,ఉష,వసంత,విజయ,రేఖ,స్వప్న,మేరీ అనిమా,రత్నకుమారి,మెర్సీ తదితరులు ఉన్నారు. శాంతియుతంగా నిరసన తెలిపిన మహిళలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు.

త్వరలో నిజామాబాద్‌లో జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పర్యటన

(మన మీ వార్త న్యూస్) : నవంబర్ 07, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ చేపడుతున్న వివిధ యాత్రలు, కార్యక్రమాల్లో భాగంగా నిజామాబాద్‌లో కూడా పర్యటించి, యాత్ర నిర్వహించాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ బీజేపీ జాతీయ అధ్యక్షులు శ్రీ నితిన్ నబీన్‌ను కోరారు.ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పార్టీకి ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన ప్రాంతమని, ఇక్కడ పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకమై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. జాతీయ స్థాయి నాయకత్వం నిజామాబాద్‌లో పర్యటించడం ద్వారా పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నెలకొనడంతో పాటు, ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఎంపీ అర్వింద్ విజ్ఞప్తిపై జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ సానుకూలంగా స్పందించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదని, పర్యటన తేదీలు, కార్యక్రమాలు ఖరారైన వెంటనే నిజామాబాద్‌లో కూడా యాత్ర నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తానని ఎంపీకి తెలిపారు. జాతీయ అధ్యక్షులు తన విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించడం పట్ల ఎంపీ అర్వింద్ ధర్మపురి సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ పర్యటన ఖరారైన అనంతరం నిజామాబాద్ పర్యటనకు సంబంధించి తగిన ఏర్పాట్లు, కార్యక్రమాల రూపకల్పనపై పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటామని తెలిపారు. దీపావళి పండుగ అనంతరం ఢిల్లీలో జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్‌ను ప్రత్యక్షంగా కలిసి, నిజామాబాద్ పర్యటనకు అధికారికంగా ఆహ్వానించనున్నట్లు ఎంపీ అర్వింద్ వెల్లడించారు.జాతీయ అధ్యక్షుల పర్యటన ద్వారా నిజామాబాద్ ప్రాంతంలో పార్టీ కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యత లభిస్తుందని, కార్యకర్తలకు జాతీయ నాయకత్వంతో నేరుగా మమేకమయ్యే అవకాశం కలుగుతుందని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు.



సాలెగూడలో దండారి సంబరాలు



- ఆదివాసీ సంప్రదాయ నృత్యాలతో సందడి.. మంగి పాతగూడ దండారి బృందానికి ఘన స్వాగతం

కాసిపేట, నవంబర్ 7:(మన మీ వార్త మండల ప్రతినిధి)





కాసిపేట మండలంలోని ఏజెన్సీ ఆదివాసీ గ్రామాల్లో దండారి సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. ఆరు రోజుల క్రితం బోగి పండుగతో ప్రారంభమైన వేడుకలు గ్రామగ్రామాన ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఆదివాసీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు ప్రతీకగా నిలిచే దండారి ఉత్సవాల్లో భాగంగా శనివారం సాలెగూడ గ్రామంలో సందడి నెలకొంది.కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలం మంగి పాతగూడ గ్రామానికి చెందిన ఎత్మసార్ దండారి బృందం సాలెగూడ గ్రామానికి చేరుకోగా గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. డియా డియూర్ గుస్సాడి చాచోయ్ చాహోయ్ నృత్యాలతో పాటు మహిళలు రేల రేల పాటలు పాడుతూ ఆతిథ్య మర్యాదలు అందించారు. అనంతరం మంగి పాతగూడ దండారి బృందం గ్రామంలో గుమ్మెల పాటలు పాడుతూ, చిన్న పెద్ద డప్పుల వాయిద్యాల నడుమ గుస్సాడి, లుడియా డియూర్ నృత్యాలతో అలరించింది.

తరతరాలుగా కొనసాగుతున్న దండారి సంప్రదాయంలో ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి ఆహ్వానం మేరకు దండారి బృందాలు వెళ్లి నృత్య ప్రదర్శనలు చేస్తూ పరస్పర ఆతిథ్యాన్ని స్వీకరిస్తాయి. ఎత్మసార్ దేవుడిని భక్తిశ్రద్ధలతో కొలుస్తూ నిర్వహించే ఈ వేడుకలు ఆదివాసీ సంస్కృతి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయి.అంతరించిపోతున్న ఆదివాసీ కళలు, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు యువత ముందుకు రావాలని సాలెగూడ గ్రామస్తులు కోరుతున్నారు.

మూడు గంటల్లోనే బంగారం చోరీ కేసు ఛేదన

- కాసిపేట, మందమర్రి పోలీసుల సమన్వయంతో నిందితుల గుర్తింపు

కాసిపేట, నవంబర్ 7:(మన మీ వార్త మండల ప్రతినిధి)



బస్సులో మహిళ పర్సులో నుంచి బంగారం చోరీ చేసిన ఘటనలో కాసిపేట, మందమర్రి పోలీసులు వేగంగా స్పందించారు. ఫిర్యాదు అందిన మూడు గంటల్లోనే కేసును ఛేదించి చోరీకి గురైన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.మందమర్రి నుంచి కాగజ్‌నగర్‌కు వెళ్తున్న బస్సులో సంధ్యారాణి అనే మహిళ ప్రయాణిస్తుండగా, మందమర్రి బస్టాండ్‌లో బస్సు ఎక్కిన సమయంలో ఆమె పర్సులోని బంగారం చోరీకి గురైంది. ఆధార్ కార్డు కోసం పర్సు తెరిచి చూడగా బంగారం కనిపించకపోవడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.దీంతో కాసిపేట ఎస్ఐ శ్రావణ్‌కుమార్ సోమగూడెం వద్ద బస్సును ఆపి తనిఖీలు చేపట్టారు. ప్రయాణికులను విచారించినా బంగారం లభించకపోవడంతో మందమర్రి పోలీసులకు సమాచారం అందించారు. మందమర్రి ఎస్ఐ నరేశ్ సిబ్బందితో కలిసి బస్టాండ్‌లోని సీసీ కెమెరాలను పరిశీలించారు.సీసీ కెమెరాల దృశ్యాల ఆధారంగా ముఠాగా ఏర్పడిన కొందరు వ్యక్తులు ప్రయాణికుల్లా నటిస్తూ మహిళను చుట్టుముట్టి బంగారం చోరీ చేసినట్లు గుర్తించారు. అనంతరం నిందితుల నుంచి బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టారు.

కాసిపేట, మందమర్రి పోలీసుల సమన్వయం, తక్షణ స్పందనతో మూడు గంటల్లోనే చోరీ కేసును ఛేదించడం స్థానికంగా చర్చనీయాంశమైంది.

పీఎం రాహత్ పై అవగాహన కలిగి ఉండాలి చిట్యాల సిఐ వై సతీష్

చిట్యాల, నవంబర్ 7 మీ వార్త :

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం పరిధిలోని నవాబ్‌పేట గ్రామంలో చిట్యాల సీఐ వై సతీష్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ముమ్మరంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.

ఈ సందర్భంగా సిఐ వై సతీష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణ ఉచిత వైద్య సదుపాయం రూ. 1,50,000 వరకు

7 రోజులపాటు వైద్యం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం రాహత్ పథకం అమలు చేస్తుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ మరియు అసాంఘిక కార్యకలాపాల నియంత్రణే లక్ష్యంగా పోలీసు బృందాలు ఈ ఆకస్మిక తనిఖీలు చేపట్టాయి.

ఈ తనిఖీలలో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేని నిబంధనలు ఉల్లంఘించిన 25 ద్విచక్ర వాహనాలకు జరిమానా విధించారు. అలాగే గ్రామానికి చెందిన అనగాని విజయ వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 5 లీటర్ల నాటుసారా (గుడుంబా)ను పోలీసులు గుర్తించి



స్వాధీనం చేసుకున్నారని ఆమెపై కేసు నమోదు చేసినట్లు చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్ వెల్లడించారు.

అనంతరం గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో సిఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ మరియు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ప్రమాదం జరిగిన వెంటనే మొదటి గంట సమయం (గోల్డెన్ అవర్) అత్యంత కీలకమైనదని ఆ సమయంలో బాధితులకు తక్షణ ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రికి చేరిస్తే ప్రాణాలు కాపాడవచ్చని అధికారులు వివరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం రాహత్ పథకం గురించి తెలియజేస్తూ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వ్యక్తులను సకాలంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడే వ్యక్తులకు ప్రభుత్వ పరంగా రూ. 25000 నగదు ప్రోత్సాహకం అందుతుందని తెలిపారు. అలాగే ప్రస్తుత కాలంలో జరుగుతున్న సైబర్ నేరాలు నూతన నేరాల (లేటెస్ట్ క్రైమ్స్) పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ గంజాయి నాటుసారా వంటి మత్తు పదార్థాలకు యువత బానిసై చెడు మార్గాల వైపు వెళ్లవద్దని హితవు పలికారు. సోషల్ మీడియాలో అనవసరమైన విద్వేషపూరితమైన లేదా ఆధారాలు లేని పోస్టులను పెట్టవద్దని ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సుమారు 70 మంది గ్రామ ప్రజలు 20 మంది పోలీస్ సిబ్బందితో పాటు మొగుళ్లపల్లి ఎస్సై ఎం సురేష్ మరియు చిట్యాల ఎస్సై-2 ఓంపాల్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో చట్టాన్ని ఉల్లంఘిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీస్ అధికారులు హెచ్చరించారు.

చలివాగులో అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

- అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రామ్ రామచందర్ మాదిగ, టేకుమట్ల మండల అధ్యక్షుడు మచ్చ శ్రీకాంత్ మాదిగ డిమాండ్

టేకుమట్ల, నవంబర్ 7 మన మీ వార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని చలివాగు పరివాహక ప్రాంతాల నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారిపై అధికారులు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రామ్ రామచందర్ మాదిగ, మండల అధ్యక్షుడు మచ్చ శ్రీకాంత్ మాదిగ డిమాండ్ చేశారు. చలివాగు నుంచి జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను వెంటనే నిలిపివేయాలని వారు కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలివాగు పరివాహక ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా



ఇసుకను తరలిస్తున్నట్లు ఆరోపించారు. అక్రమ ఇసుక రవాణా వల్ల సహజ వనరులు దెబ్బతినడంతో పాటు పర్యావరణానికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని, అయినప్పటికీ సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.ఇసుక అక్రమ రవాణా విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వారు విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఇసుక దందా యథేచ్ఛగా సాగిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతోందని ఆరోపించారు. రెండు పార్టీల పాలనలోనూ ఇసుక అక్రమ రవాణాపై సమర్థవంతమైన నియంత్రణ కనిపించడం లేదని అన్నారు.రాజకీయ పార్టీలు పరస్పర ఆరోపణలు చేసుకోవడం మానేసి, ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. చలివాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను గుర్తించి, వాటిని సీజ్ చేయడంతో పాటు అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై చట్టప్రకారం కేసునమోదుచేయాలి. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కన్నురి సారయ్య మాదిగ, అక్కల రాజయ్య మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షులు మాడుగుల వీరయ్య మాదిగ, ఎంఎస్పిమండల గౌరవ అధ్యక్షులు అంబాల సారయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి ఇల్లందుల శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కోశాధికారి మచ్చ పైడి మాదిగ, ఎంఎస్పి మండల కార్యదర్శి మచ్చ రాములు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

- ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేందుకు మరో అవకాశం ఇచ్చిన ఎన్నికల సంఘం
- నవంబర్ 21 వరకు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించేందుకు అవకాశం

మన మీ వార్త నవంబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా విస్తృత ప్రచారం నిర్వహించాలి

పోలింగ్ కేంద్రాల వారీగా గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన ఓటర్ల జాబితాలను కారణాలతో సహా ప్రదర్శించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

2026 ప్రక్రియపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఎన్నికల సంఘం లక్ష్యమని, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ూ×=)-2026 ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి తెలిపారు.

శనివారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ూ×=-2026 ప్రక్రియ, ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ, ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయడం, గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన, ద్వంద (ూణణ) ఆబ్సెంట్ , షిఫ్టెడ్, డెత్, డబుల్ ఓటర్ల వివరాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా మరో ఏడు రాష్ట్రాల్లో ూ×=-2026 ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించిందని తెలిపారు.

ఈ అవకాశం పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

ఎన్యుమరేషన్ ఫారాల సమర్పణకు మరొక అవకాశం ూ×=-2026 ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని వారు మరోసారి తమ ఫారాలను సమర్పించేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారు. గైర్హాజరు, చిరునామా మార్పు, మరణం, డబుల్ తదితర కారణాలతో ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు లేని అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని





సూచించారు.

(ూణణ) ఆబ్సెంట్ , షిఫ్టెడ్, డెత్, డబుల్ జాబితాలో తమ పేర్లు ఉండి ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించని అర్హులైన వారు

నవంబర్ 21వ తేదీ వరకు ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించవచ్చని తెలిపారు. అర్హులైన వ్యక్తులు తమ వివరాలను సంబంధిత ఎన్నికల అధికారులకు సమర్పించి ఓటరు జాబితాలో పేరు చేర్చుకోవాలని సూచించారు. ఇప్పటికే ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ ఎన్యుమరేషన్ ఫారం సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి

ఎన్నికల సంఘం ప్రధాన ఉద్దేశ్యం అర్హులైన ఏ ఒక్క ఓటరును కూడా ఓటు హక్కుకు దూరం చేయకుండా చూడటమేనని సి. సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఓటరు జాబితాలో పేరు నమోదు కాని అర్హులైన వ్యక్తులు తమ వివరాలను సంబంధిత ఎన్నికల అధికారులకు సమర్పించి ఓటరు జాబితాలో పేరు చేర్చుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు.

బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటి విచారణ చేపట్టి, అర్హులైన ఓటర్లను గుర్తించి ఎన్యుమరేషన్ ఫారాలను అందజేయాలని సూచించారు. ఫారాలు అందని ఓటర్లను గుర్తించి, వారికి తిరిగి ఫారాలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫోన్ నంబర్లు, ఈ-మెయిల్ ఐడీలు అనుసంధానమై ఉన్న ఓటర్లకు వాట్సాప్, ఈ-మెయిల్ ద్వారా కూడా ఫారాలను అందుబాటులో ఉంచాలని సూచించారు.

పోలింగ్ కేంద్రాల వారీగా జాబితాలను ప్రదర్శించాలి

గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన, (ూణణ) ఆబ్సెంట్ , షిఫ్టెడ్, డెత్, డబుల్ ఓటర్ల వివరాలను పోలింగ్ కేంద్రాల వారీగా జాబితాల రూపంలో ప్రదర్శించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. ఆయా ఓటర్ల పేర్లు జాబితాలో చేర్చకపోవడానికి గల కారణాలను కూడా స్పష్టంగా పేర్కొనాలని తెలిపారు.

ఈ వివరాలను ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రజలకు అందుబాటులో ఉంచడంతో పాటు, ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లో కూడా పోలింగ్ కేంద్రాల వారీగా అందుబాటులో ఉంచాలని సూచించారు. జాబితాల్లోని వివరాలను పారదర్శకంగా ప్రజలకు తెలియజేయాలని, అర్హులైన ఓటర్లు తమ పేర్లను తిరిగి నమోదు చేసుకునేందుకు అవసరమైన సమాచారం అందించాలని తెలిపారు.

ఎన్యుమరేషన్ ఫారాల సమర్పణకు ఆన్‌లైన్ సౌకర్యం

ఓటర్లు తమ పాత ఎపిక్ నంబర్ ఆధారంగా ఎన్నికల సంఘం వెబ్‌సైట్, ఈసీఐనెట్ యాప్ ద్వారా కూడా ఎన్యుమరేషన్ ఫారాలను డౌన్‌లోడ్ చేసుకుని సమర్పించవచ్చని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారు.

ఒకే చిరునామాలో నివసిస్తున్న ఓటర్లు గతంలో ఎన్యుమరేషన్ ఫారం ఎందుకు సమర్పించలేకపోయారో వివరిస్తూ డిక్లరేషన్ ఇవ్వాలని సూచించారు. చిరునామా మారిన వారు సంబంధిత చిరునామా ఆధారాలను సమర్పించాలని తెలిపారు. అదే రాష్ట్రంలో ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లు కొత్త చిరునామాకు సంబంధించిన ఆధారాలను సంబంధిత ఎన్నికల అధికారులకు సమర్పించాలని పేర్కొన్నారు.

సమర్పించిన ఫారాలను సంబంధిత ఎన్నికల అధికారులు నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హులైన ఓటర్ల పేర్లను తుది ఓటరు జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ ప్రక్రియపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు తుది ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో

వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచనల మేరకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కుకల్పించుటకు విస్తృత ప్రచారం చేస్తామని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో

అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్,డిఆర్ఓ విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో కార్యదర్శి నర్సంపేట ఆర్డీవో ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ జిల్లా అజాంజాహి మిల్లు పూర్వ కార్మికులకు ఇంటి స్థలాలు కేటాయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి

మన మీ వార్త నవంబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

సుప్రీంకోర్టును ఆశ్రయించగా, కోర్టు ఆదేశానుసారం ఇంటి స్థలాల అలాట్మెంట్ విషయంపై ప్రొఫెసర్ హరగోపాల్ శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గారిని కలిసి వారి వారి సమస్యల పై మానవతా దృక్పథం తో పరిశీలించాలని కోరారు.

ఇట్టి విషయం పై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి వస్తావ నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లు తో మా ఇంట్లో దీపావళి కాంతులు

- ఎమ్మెల్యే గంద్ర సత్యనారాయణ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు
- ఇస్సిపేట ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుడు ఇందుర్తి ఓంకార్

మొగుళ్ళపల్లి,(మీవార్త ప్రతినిధిమనోజ్)నవంబర్7:



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం ఇస్సిపేట గ్రామానికి చెందిన ఇందుర్తి ఓంకార్ కు ఇందిరమ్మ ఇళ్లు మంజూరై నిర్మాణం పూర్తి చేసి ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఇందుర్తి ఓంకార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 2 లక్షలు పూర్తయిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో తాను ఒకడినని, తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, భూపాలపల్లి ఎమ్మెల్యే గంద్ర సత్యనారాయణ రావుకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరుకు చొరవ చూపిన జిల్లా నాయకులు తక్కళ్ళపల్లి రాజు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వరంగల్ ఓల్డ్ బీట్ బజార్ ప్రాంతంలో ఉన్న హోల్సేల్, రిటైల్ రైస్ డిపోలలో జిల్లా పౌరసరఫరాల అధికారి తనిఖీలు

మన మీ వార్త నవంబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు, వరంగల్ మండల పరిధిలోని ఓల్డ్ బీట్ బజార్ ప్రాంతంలో ఉన్న హోల్‌సేల్ మరియు రిటైల్ రైస్ డిపోలలో జిల్లా పౌర సరఫరాల అధికారి, లీగల్ మెట్రాలజీ శాఖ



అధికారులు మరియు ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహశీల్దార్ వరంగల్ అధికారులు గార్లు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు.

ఈ తనిఖీల సందర్భంగా, అన్నీదుకాణాల ముందు ప్రభుత్వం నిర్ణయించిన ధరల వివరాలతో కూడిన ప్లెక్సీ బోర్డులను ఏర్పాటు చెయ్యవలసినదిగా ఆదేశించినారు. మొత్తం (3) దుకాణాలను తనిఖీ చేసి, సంబందిత రికార్డులు మరియు పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా, ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు మాత్రమే బియ్యాన్ని విక్రయించాలని, ధరల విషయంలో వినియోగదారుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని దుకాణ యజమానులకు ఆదేశాలు జారీ చేశారు.

అదేవిధంగా, తనిఖీల సందర్భంగా నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి లీగల్ మెట్రాలజీ శాఖ పరిధి లో అధికారులు ఒక కేసు నమోదు చేశారు.

వరంగల్,ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి విడతలో భాగంగా నర్సంపేట నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష



మన మీ వార్త నవంబర్07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

శనివారం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద చేపట్టిన పనుల పురోగతి, నిర్మాణాల ప్రస్తుత స్థితిగతులు, లబ్ధిదారులకు కల్పిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలపై సమీక్షించారు.

పనులను వేగవంతం చేసి, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ఫలాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ విష్ణువర్ధన్ రెడ్డి, డీఆర్డీఓ నాగపద్మజ, ఏపీడీ శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

సెలవులు ముగిశాయి.. బడిబాట పట్టని ఆశ్రమ విద్యార్థులు!

కాసిపేట, నవంబర్ 7:(మన మీ వార్త మండల ప్రతినిధి)

దసరా సెలవులు ముగిసి కొన్ని రోజులు గడుస్తున్నా కాసిపేట మండలంలోని పలు ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు ఇంకా ఇళ్లకే పరిమితమవుతున్నారు. మల్కేపల్లి, దేవాపూర్, రేగులగూడ ఆశ్రమ పాఠశాలలకు చెందిన పలువురు విద్యార్థులు ఇప్పటివరకు వసతి గృహాలకు చేరుకోకపోవడం ఆందోళన కలిగిస్తోంది. సెలవులు ముగిసిన వెంటనే విద్యార్థులు తిరిగి పాఠశాలలకు చేరుకుని చదువుపై దృష్టి సారించాలి. విద్యార్థులు పాఠశాలలకు దూరంగా ఉండటం వల్ల పాఠ్యాంశాల్లో వెనుకబడే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరం. తల్లిదండ్రులు తమ పిల్లలను ఇంటి వద్దే ఉంచకుండా వెంటనే వసతి గృహాలకు పంపించాలని, విద్యార్థులు సైతం చదువు ప్రాధాన్యతను గుర్తించి క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరుకావాలని సూచిస్తున్నారు. సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులు, అధికారులు విద్యార్థుల గైర్హాజరుకు గల కారణాలను తెలుసుకుని తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులు తిరిగి పాఠశాలలకు చేరుకునేలా ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

చదువు ఒక్కటే పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది. సెలవులు సరదాగా గడిపిన విద్యార్థులు ఇక ఆలస్యం చేయకుండా బడిబాట పట్టాలి. తల్లిదండ్రులు కూడా పిల్లల బంగారు భవిష్యత్తు కోసం విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



టేకుమట్ల నవంబర్ 7(మన మీ వార్త)

టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం తండ్రి దాసరపు లింగయ్య ఇటివలే అనారోగ్యంతో మరణించగా వారి చిత్ర పటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చైర్మన్ ,దళిత రత్న దబ్బేట రమేష్, టిపిసిసి ఎస్సీ సెల్ కార్యదర్శి పుల్యాల గాంధి, మొగుళ్ళపల్లి మండల ప్రధాన కార్యదర్శి మంద సాంబయ్య, మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి శాస్త్రాల కిరణ్,రేణుకుంట్ల శంకర్,పార్నంది రాములు,మధునయ్య, సదానందం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కమిషనర్ టి. వెంకన్న

మన మీ వార్త నవంబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



జిడబ్ల్యూఎంసి : నవంబర్ 7:దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న నగర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతిసౌభాగ్యాలు, నూతన వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ పండుగను ఆనందోత్సాహాలతో, శాంతియుత వాతావరణంలో, తగిన జాగ్రత్తలు పాటిస్తూ జరుపుకోవాలని కోరారు.

బల్దియా పరిధి 44 వ డివిజన్ వర్ధన్న పేట నియోజక వర్గం కడిపికొండ లో రూ.17.95 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న సి సి రోడ్డు,సి సి డ్రైన్ నిర్మాణ పనులు

మన మీ వార్త నవంబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



జీ డబ్ల్యూ ఎం సి కమిషనర్ టి.వెంకన్న తో కలిసి శంకుస్థాపన నిర్వహించిన వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు.....

ఈ కార్యక్రమం లో హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ రవి బల్దియా సూపరిండెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్ స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పేకాట నిరోధానికి ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు: సీపీ సాయిచైతన్య

(మన మీ వార్త న్యూస్) : నవంబర్ 07, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



దీపావళి పండుగ నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పేకాట నిరోధానికి ప్రత్యేకనిఘా వ్యవస్థ ఏర్పాటు చేశామని సీపీ సాయిచైతన్య పేర్కొన్నారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు.

పేకాట ఆడితే.. పేకాట స్థావరాలు నిర్వహించినా..

పండుగ సమయంలో ఎవరైనా పేకాట ఆడినా, పేకాట స్థావరాలు నిర్వహించినా ఇతరులను పేకాట ఆడేందుకు ప్రోత్సహించినా కఠినచర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు పేకాటపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ఎక్కడైనా పేకాట నిర్వహిస్తున్నట్లు సమాచారం అందితే తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రజలు కూడా ఎక్కడైనా పేకాట ఆడితే పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712659700కు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

వనపర్తి స్వర్ణకారుల సంఘం ఎన్నికల్లో గన్నోజు మోహన్‌కు ఘన విజయం

- భారీ మెజారిటీతో గెలుపు నూతన నాయకత్వానికి ఘన సన్మానం
- శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన 23 వ వార్డు కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్

ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో నవంబర్ 07 మీ వార్త



వనపర్తి స్వర్ణకారుల సంఘం ఎన్నికల్లో గన్నోజు మోహన్ భారీ మెజారిటీతో ఘన విజయం సాధించడంతో ఆయనకు అభినందనలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్ గన్నోజు మోహన్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా స్వర్ణకారుల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నవీన్ చారిని సైతం శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఎన్నికల్లో విజయం సాధించిన నూతన నాయకత్వానికి శుభాకాంక్షలు తెలుపుతూ, సంఘం అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్ మాట్లాడుతూ, స్వర్ణకారుల సంఘం ఐక్యతకు, అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన నాయకులు కృషి చేయాలని, సంఘంలోని ప్రతి సభ్యుడికి అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆకాంక్షించారు. భారీ మెజారిటీతో విజయం సాధించడం సభ్యులు గన్నోజు మోహన్‌పై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో సూరి అన్న, ఎస్. రాము, శివ, ప్రసాద్ తదితరులు పాల్గొని నూతనంగా ఎన్నికైన గన్నోజు మోహన్, నవీన్ చారిలకు అభినందనలు తెలియజేశారు...

జల్సాలకు అలవాటుపడి.. దొంగలుగా మారి కటకటాలపాలు!

- ముగ్గురు ద్విచక్ర వాహన దొంగల అరెస్ట్.. రూ.3 లక్షల విలువైన 6 బైక్‌లు స్వాధీనం

పటాన్‌చెరు, నవంబర్ 07 మీ వార్త ప్రతినిధి:

విలాసవంతమైన జీవనశైలికి, చెడు అలవాట్లకు డబ్బు సమకూర్చుకునేందుకు ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను రామచంద్రపురం పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి సుమారు రూ.3 లక్షల విలువైన ఆరు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.రామచంద్రపురం పోలీస్ స్టేషన్ క్రైమ్ టీమ్ ప్రత్యేక నిఘా, చాకచక్యంతో పలు ప్రాంతాల్లో వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకుంది. నిందితులను సర్ఫరాజ్ అలియాస్ సఫ్ఫు (25), మహమ్మద్ గౌస్ (20), సయ్యద్ ముస్తఫా అలియాస్ అయాన్ (18)గా పోలీసులు గుర్తించారు.ఈ నెల 07వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటలకు రామచంద్రపురం పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 660/2026, సెక్షన్ 305(ఎ) దీనిలో



కేసులో వీరిని అరెస్టు చేశారు. అనంతరం న్యాయస్థానం ఎదుట హాజరుపరిచి జ్యుడీషియల్ కస్టడీకి తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు.

దొంగతనాలకు పాల్పడిన తీరు ఇలా..

ముగ్గురు నిందితులు ఒకే కాలనీలో నివాసం ఉంటూ, హ్యాండిల్ లాక్ వేయకుండా నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాలను లక్ష్యంగా చేసుకునేవారు. మరో ద్విచక్ర వాహనం సహాయంతో వాటిని టోయింగ్ చేస్తూ అపహరించేవారు. దొంగిలించిన వాహనాలను నిర్మానుష్య ప్రాంతాల్లో దాచిపెట్టి, అనంతరం విక్రయించేందుకు ప్రయత్నించేవారు. ఈ క్రమంలో పోలీసులకు చిక్కినట్లు వెల్లడించారు.

ఐదు పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసులు..

నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆరు ద్విచక్ర వాహనాలు రామచంద్రపురం, పటాన్‌చెరు, సంగారెడ్డి రూరల్, రాజేంద్రనగర్, ఆర్‌జీఐ ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన దొంగతనం కేసులకు సంబంధించినవిగా పోలీసులు తెలిపారు. వీటి మొత్తం విలువ సుమారు రూ.3 లక్షలుగా అంచనా వేశారు.

పోలీసు అధికారుల పర్యవేక్షణలో..

రామచంద్రపురం డివిజన్ ఏసీపీ శ్రీ జన్.. శ్రీనివాస్ కుమార్ పర్యవేక్షణలో, రామచంద్రపురం ఇన్‌స్పెక్టర్ +. లాలూ నాయక్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ జీ. శ్రీకర్ బాబు మార్గదర్శకత్వంలో క్రైమ్ సిబ్బంది సమన్వయంతో ఈ కేసును ఛేదించారు. దొంగతనాల నివారణలో క్రైమ్ టీమ్ చూపిన చొరవను పోలీసు అధికారులు అభినందించారు.

జిల్లాలో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవాలి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య

మన మీ వార్త నవంబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





హనుమకొండ జిల్లాలో అమలవుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో ఐ డి ఓ సి సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రోగ్రామ్ అధికారులు, వైద్యాధికారులు, సూపర్‌వైజర్ సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, జిల్లాలో అమలవుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ప్రత్యేకంగా మాతా శిశు ఆరోగ్య సేవలు (వీజన) పై దృష్టి సారించి, గర్భిణీల ముందస్తు నమోదు, హైరిస్క్ గర్భిణీల గుర్తింపు, వారికి సకాలంలో వైద్య సేవలు అందించడం, సాధారణ ప్రసవాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు.

అదేవిధంగా, చిన్నారులకు అందించే సాధారణ టీకాల వివరాలను ఖ-ఔxచీ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు తప్పనిసరిగా నమోదు చేయాలని, ఏ ఒక్క అర్హత కలిగిన చిన్నారికి కూడా టీకాలు అందకుండా మిగిలిపోకూడదని సూచించారు.

జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైన అసంక్రమణ వ్యాధుల నివారణ కార్యక్రమం(చీజన), జాతీయ క్షయ నివారణ కార్యక్రమం (చీజ్రా), ఎxఎ/రూxణా నియంత్రణ కార్యక్రమం, జాతీయ దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణ కార్యక్రమం (చీజఎదీణజ) అమలులో మరింత పురోగతి సాధించాలని తెలిపారు.

చీజన కార్యక్రమంలో ప్రజలకు విస్తృతంగా స్క్రీనింగ్ నిర్వహించి, అధిక రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ వంటి వ్యాధులను ముందస్తుగా గుర్తించి, బాధితులకు నిరంతర చికిత్స, ఫాలోఅప్ అందించాలని సూచించారు. క్షయ వ్యాధి అనుమానితులను ముందస్తుగా గుర్తించి పరీక్షలు నిర్వహించడం, బాధితులకు క్రమం తప్పకుండా చికిత్స అందించడం, ఎxఎ/రూxణా నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించడం, దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

అన్ని ప్రోగ్రామ్ అధికారులు తమ పరిధిలోని కార్యక్రమాల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ లక్ష్యాలను సాధించాలని తెలిపారు. పనితీరులో వెనుకబడిన కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి, లోపాలను వెంటనే సరిదిద్దుకోవాలని సూచించారు.

హనుమకొండ జిల్లాలో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి, నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయడంతో పాటు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచే విధంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మదన్ మోహన్, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రజిత, డాక్టర్ కృష్ణా రావు, డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ మురళి,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కోలా రాజేష్ కుమార్, వైద్యాధికారులు, సూపర్ వై సర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

జారీ చేసినవారు:
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి,
హనుమకొండ జిల్లా.

ములుగు జిల్లా ప్రతి గ్రామానికీ తాగునీరు అందించేందుకు పటిష్ఠ చర్యలు

- రామప్ప జలాశయంలో ఏడాదికి సరిపడా నీటి నిల్వలు
- రూ.18 కోట్లతో 97 గ్రామాల్లో తాగునీటి సరఫరా బలోపేతానికి ప్రతిపాదనలు
- జిల్లా స్థాయి కమిటీతో తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ
- నవంబర్ 15 నుంచి డిసెంబర్ 30 వరకు తాగునీటి సరఫరాపై ప్రత్యేక కార్యక్రమం
- తాగునీటిని పొదుపుగా వినియోగించి వృథాను అరికట్టాలి
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

మన మీ వార్త నవంబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



ములుగు జిల్లాలో ప్రతి గ్రామానికి తాగునీటిని అందించేందుకు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాతోపాటు స్థానిక నీటి వనరులను అందుబాటులో ఉంచుతూ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

ఎల్‌నినో పరిస్థితుల వల్ల వర్షపాతం, భూగర్భ జలాలు, ఉపరితల నీటి వనరులపై పడే ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఈ కమిటీ ద్వారా గ్రామీణ ఆవాసాలు, పట్టణ స్థానిక సంస్థల పరిధిలో తాగునీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి లేదా అవసరమైనప్పుడు సమావేశమై నీటి నిల్వలు, భూగర్భ జలాల లభ్యత, సరఫరా పరిస్థితిని సమీక్షించేలా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. నీటి కొరత తలెత్తే అవకాశం ఉన్న గ్రామాలను ముందుగానే గుర్తించి, ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు.

జిల్లాకు ప్రధానంగా రామప్ప జలాశయం, గోదావరి నది నుంచి తాగునీరు అందుతోందని తెలిపారు. రామప్ప జలాశయం ద్వారా ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్, గోవిందరావుపేట మండలాల్లోని 152 గ్రామాలకు, ములుగు మున్సిపాలిటీకి మిషన్ భగీరథ నీటి సరఫరా జరుగుతోందని వివరించారు. ప్రస్తుతం రామప్ప జలాశయంలో ఒక సంవత్సరానికి సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని పేర్కొన్నారు. గోదావరి నదిపై ఉన్న రెండు ఇంటేక్ వెల్స్, మూడు నీటి శుద్ధి కేంద్రాల ద్వారా తాడ్వాయి, కన్నాయిగూడెం, ఏటూరునాగారం, మంగపేట, వాజేడు, వెంకటాపురం మండలాలకు తాగునీటిని అందిస్తున్నామని తెలిపారు.

మిషన్ భగీరథ నీటి సరఫరాకు ప్రత్యామ్నాయంగా స్థానిక నీటి వనరులను వినియోగిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని 171 గ్రామ పంచాయతీల పరిధిలో 477 ఆవాసాలకు సంబంధించి 1,639 చేతిపంపులు, 810 సింగిల్ ఫేజ్, త్రీ ఫేజ్ మోటార్లు, 335 బావులు ఉన్నాయని వివరించారు. 53 గుత్తికోయ గ్రామాల్లో 48 గ్రామాలకు చేతిపంపుల ద్వారా నీటిని అందిస్తున్నామని, మిగిలిన ఐదు గ్రామాల్లో అవసరాన్ని బట్టి ట్యాంకర్ల ద్వారా ఉచితంగా నీటి సరఫరా చేస్తున్నామని తెలిపారు.

తాగునీటి సరఫరాను మరింత బలోపేతం చేసేందుకు రూ.18 కోట్లతో 97 గ్రామాల్లో వాటర్ ట్యాంకుల నిర్మాణం, పైపులైన్ల విస్తరణ, కొత్త బోర్లు, పంపుసెట్ల ఏర్పాటు తదితర పనులకు ప్రతిపాదనలు రూపొందించామని తెలిపారు. ప్రస్తుతం ఈ పనులు టెండర్ దశలో ఉన్నాయని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల సహకారంతో పంచాయతీ నిధుల ద్వారా ఇప్పటికే 261 చేతిపంపులు, 62 పంపుసెట్లకు మరమ్మతులు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించామని వివరించారు.

భూగర్భ జలమట్టం తగ్గడం, మరమ్మతులు తదితర కారణాలతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడితే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. అవసరమైన చోట సమీప వ్యవసాయ బావులు, బోర్లను అద్దెకు తీసుకోవడం, బోర్లను ఫ్లషింగ్ చేయించడం, బావుల్లో పూడిక తొలగించడం, ట్యాంకర్ల ద్వారా నీటిని అందించడం వంటి చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో మరమ్మతులు, నీటి వనరుల పునరుద్ధరణ పనులు చేపట్టి సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు. నవంబర్ 15 నుంచి డిసెంబర్ 30 వరకు తాగునీటి సరఫరాపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నవంబర్ రెండో వారంలోగా ఎంపీడీఓల ఆధ్వర్యంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత ఏఈఈలు, ఏఈలు, ఎంపీఓలతో మండల స్థాయి సమావేశాలు నిర్వహించి గ్రామాలవారీగా నీటి సరఫరా పరిస్థితిపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ ఏఈఈలు, ఏఈలు, ఎంపీఓలు, సంబంధిత సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో మండల బృందాలను ఏర్పాటు చేసి ప్రత్యేక కార్యక్రమానికి రోజువారీ కార్యాచరణ రూపొందించాలని సూచించారు. జిల్లా పంచాయతీ అధికారి, మిషన్ భగీరథ అధికారుల పర్యవేక్షణలో సంబంధిత సిబ్బంది సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో గుర్తించిన సమస్యలను రోజువారీగా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురైతే ప్రజలు సంబంధిత పంచాయతీ కార్యదర్శి లేదా మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సునీత 91001 20952, జేఈ శిరీష 8712035486 నెంబర్ లకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. తాగునీటిని అవసరమైనంత మేరకే వినియోగించాలని, కుళాయిలను అనవసరంగా తెరిచి ఉంచవద్దని కోరారు. నీటి లీకేజీలు కనిపిస్తే వెంటనే సంబంధిత సిబ్బందికి సమాచారం అందించాలని, నీటి వృథాను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

బీసీ-ఏ వర్గాల హక్కులకు భంగం కలిగించొద్దు!





- ముదిరాజ్ కులాన్ని బీసీ-ఏలో చేర్చే ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలి
- వనపర్తిలో బీసీ-ఏ జేఏసీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ కలెక్టరేట్ ఎదుట నిరసన
- 57 బీసీ కులాల రిజర్వేషన్ హక్కులను కాపాడాలి -- జేఏసీ నాయకుల డిమాండ్
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి వినతిపత్రం అందజేత

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో నవంబర్ 07 మీ వార్త

వనపర్తి టౌన్ న్యూస్ : బీసీ-ఏ వర్గాల హక్కులు, రిజర్వేషన్ అవకాశాలను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ బీసీ-ఏ జేఏసీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో శనివారం భారీ బైక్ ర్యాలీ, నిరసన కార్యక్రమం నిర్వహించారు.ముదిరాజ్ కులాన్ని బీసీ-డి నుంచి బీసీ-ఏలో చేర్చే ప్రతిపాదనను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ పట్టణంలోని ప్రధాన రహదారుల మీదుగా జిల్లా కలెక్టరేట్ వరకు కొనసాగింది. అనంతరం కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టి, తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ కార్యాలయ ఏఓకు అందజేశారు.ఈ సందర్భంగా బీసీ-ఏ జేఏసీ నాయకులు మాట్లాడుతూ, ఇప్పటికే బీసీ-ఏ జాబితాలో ఉన్న 57 కులాలకు ముదిరాజ్ కులాన్ని చేర్చే ప్రతిపాదన వల్ల తీవ్ర అన్యాయం జరిగే ప్రమాదం ఉందనిఆ ఆందోళన వ్యక్తం చేశారు. రజక, వాల్మీకి, వడ్డెర, నాయీ బ్రాహ్మణ, మేదర, బెస్త, గంగపుత్ర, గంగిరెద్ద తదితర అత్యంత వెనుకబడిన కులాలకు ప్రస్తుతం లభిస్తున్న రిజర్వేషన్ అవకాశాలు తగ్గిపోయే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు.ఇప్పటికే సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన బీసీ-ఏ కులాల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. ఏదైనా కొత్త నిర్ణయం తీసుకునే ముందు బీసీ-ఏ పరిధిలోని అన్ని కుల సంఘాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ముదిరాజ్ కులాన్ని బీసీ-ఏలో చేర్చే ప్రతిపాదనను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిని కలిసి ముదిరాజ్ కులాన్ని బీసీ-ఏలో చేర్చడం వల్ల ఇప్పటికే ఆ జాబితాలో ఉన్న కులాలకు ఎదురయ్యే నష్టాలను వివరించారు. ఈ విషయంపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రజక నాయకులు రంగస్వామి, పుల్లయ్య, గోపాల్, కృష్ణయ్య, పాండురంగ, బోయ నాయకులు వెంకటనారాయణ, మహేశ్వర్, నాయీ బ్రాహ్మణ నాయకులు నరేష్ కుమార్, రవి, నరేష్, వడ్డెర నాయకులు మోహన్ బాబు, కురుమూర్తి, ఈశ్వర్, మేదర నాయకులు, బీసీ-ఏ కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

పెద్దగూడెం అభివృద్ధికి మహర్దశ...ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం!





- 35 మంది నిరుపేదలకు ఇందిరమ్మ కాలనీ ఇంటి స్థలాల పట్టాల పంపిణీ
- రూ.14 కోట్లతో డబుల్ రోడ్డు...తిరుమలయ్య గుట్ట అభివృద్ధికి రూ.2 కోట్లు
- గ్రామాభివృద్ధికి మరో రూ.2 కోట్లు... 82 ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు భరోసా
- పేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో నవంబర్ 07 మీ వార్త

వనపర్తి రూరల్ న్యూస్ : పెద్దగూడెం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.

శనివారం పెద్దగూడెం గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో నిర్వహించిన ఇంటి స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమానికి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, డీసీసీ అధ్యక్షుడు శివసేనారెడ్డితో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 35 మంది నిరుపేద లబ్ధిదారులకు ఇంటి స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. మిగిలిన అర్హులకు కూడా త్వరలో పట్టాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

పెద్దగూడెం అభివృద్ధికి భారీ నిధులు...

గ్రామాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని ఎమ్మెల్యే తెలిపారు. రూ.14 కోట్ల వ్యయంతో డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. తిరుమలయ్య గుట్టను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు రూ.2 కోట్లు, గ్రామంలోని వివిధ అభివృద్ధి పనులకు మరో రూ.2 కోట్లు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామానికి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ మంజూరు చేయించామని, మహిళా సంఘాల కార్యకలాపాలకు ఉపయోగపడేలా వీ.ఓ.ఏ. భవనం కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

82 ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు భరోసా...

గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు పక్కా ఇళ్లు కల్పించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇప్పటికే 35 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించామని, అదనంగా మరో 25 ఇళ్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. మొత్తంగా 82 ఇందిరమ్మ ఇళ్ల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్ల సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

రైతులు, యువతకు ప్రత్యేక ప్రాధాన్యత...

గ్రామంలో ఇప్పటికే హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేశామని, యువత క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు మినీ స్టేడియం నిర్మిస్తామని తెలిపారు. రైతుల సౌకర్యార్థం సింగిల్ విండో కార్యాలయాన్ని గ్రామంలోనే ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. పొలాలకు వెళ్లే దారుల్లో సీసీ రోడ్లు నిర్మించడంతో పాటు చందాపూర్ ఖాన్ చెరువు కెనాల్ నుంచి పెద్దగూడెం చెరువుకు నీటిని అనుసంధానం చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం బ్యాంకు ఏర్పాటు చేసేందుకు కూడా కృషి చేస్తానన్నారు. గతంలో కరవు పరిస్థితులు ఏర్పడినప్పుడు కర్ణాటక రాష్ట్ర అధికారులతో చర్చించి సాగునీటిని తీసుకువచ్చి రైతుల పంటలకు నీరందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. రైతుల సంక్షేమం, గ్రామీణ అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీపడబోమని స్పష్టం చేశారు.దీపావళి పర్వదినం సందర్భంగా లబ్ధిదారులకు ఇంటి స్థలాల పట్టాలు అందించడం సంతోషంగా ఉందని, పట్టాలు పొందిన వారు ధైర్యంగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ రమేష్ రెడ్డి, పెద్దగూడెం సర్పంచ్ పుష్పలత శివకుమార్, ఉపసర్పంచ్ పోలికమ్మ, మాజీ సర్పంచ్ జానకి కొండన్న, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

11న మహాకవయిత్రి మొల్లమాంబ విగ్రహ భూమి పూజకు శ్రీకారం!

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేతుల మీదుగా భూమి పూజకు ఏర్పాట్లు
- కుమ్మరులంతా కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో తరలిరావాలి
- కుల ఐక్యతను, సంఘటిత శక్తిని చాటుదాం -- కుమ్మర సంఘం నాయకుల పిలుపు

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో నవంబర్ 07 మీ వార్త

వనపర్తి టౌన్ న్యూస్ : కుమ్మర కుల ఆడపడుచు, మహాకవయిత్రి మొల్లమాంబ విగ్రహ ప్రతిష్ఠాపనలో భాగంగా ఈ నెల 11వ తేదీన వనపర్తి జిల్లా కేంద్రంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు కుమ్మర కుల ఐక్యతను చాటిచెప్పేందుకు శనివారం కొత్తకోట, మదనపురం, ఆత్మకూరు మండల కేంద్రాల్లో కుమ్మర సంఘం





నాయకుల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాకవయిత్రి మొల్లమాంబ విగ్రహ భూమి పూజ కార్యక్రమం కుమ్మర కులానికి గర్వకారణమని పేర్కొన్నారు. తరతరాలకు స్ఫూర్తినిచ్చే మహనీయురాలి విగ్రహ ఏర్పాటులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

కుటుంబ సమేతంగా తరలిరావాలి...

ఈ నెల 11న వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగే భూమి పూజ కార్యక్రమానికి జిల్లాలోని కుమ్మరులందరూ తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కుల ఐక్యతను, సంఘటిత శక్తిని చాటుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కుల ఐక్యతకు సంబంధించి సమావేశంలో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నట్లు నాయకులు తెలిపారు.ఈ సమావేశాల్లో మండల అధ్యక్షులు సత్యం, మండల గౌరవ అధ్యక్షుడు డాక్టర్ నరేష్, యువజన సంఘం అధ్యక్షుడు మేఘశ్యామ్, మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, యువజన సంఘం అధ్యక్షుడు ఈశ్వర్ పాల్గొని కార్యక్రమ విజయవంతానికి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పరుశురాం, సంఘం పట్టణ గౌరవ అధ్యక్షుడు బొంబాయి మన్యం కొండన్న, మన్యం, తిరుపయ్య, రవి, నర్సింహ, వాసు, శ్రీరాజ్ తదితరులు పాల్గొన్నారు...

పేద విద్యార్థుల చదువుకు అండగా 'గంట రవికుమార్ ఫౌండేషన్'

-శివనగర్ ప్రభుత్వ పాఠశాల పదో తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజుల చెల్లింపు.

-ఆర్థిక ఇబ్బందులతో ఏ ఒక్కరూ చదువుకు దూరం కాకూడదనే సంకల్పం.

మన మీ వార్త నవంబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్క పేద, మధ్యతరగతి విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదనే గొప్ప సంకల్పంతో 'గంట రవికుమార్ ఫౌండేషన్' నిరంతరం విద్యాభివృద్ధికి అండగా నిలుస్తోందని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. గంట రవికుమార్ గారి ఆదేశాల మేరకు వరంగల్ జిల్లాలోని శివనగర్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 60 మంది విద్యార్థినీ విద్యార్థులకు సంబంధించిన పరీక్ష ఫీజును ఫౌండేషన్ సభ్యులు స్వయంగా చెల్లించారు. ఈ ఫీజుకు సంబంధించిన బ్యాంక్ చెక్కును ఫౌండేషన్ సభ్యులు మహమ్మద్ రఫీ, కందుకూరి విజయ్ కుమార్ గార్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేంద్ర స్వామి గారికి శనివారం అందజేశారు.

ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ.. సమాజంలో పేద విద్యార్థులు చదువులో వెనుకబడకుండా, వారి భవిష్యత్తుకు బాటలు వేయడమే లక్ష్యంగా గంట రవికుమార్ గారు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు.

గత సంవత్సరంలో కూడా పేద విద్యార్థులకు పరీక్ష ఫీజులు అందజేయడంతో పాటు, పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థుల కోసం ఉచిత ట్యూషన్ సెంటర్ ను ఏర్పాటు చేసి వారి ఉన్నత చదువులకు ఎంతగానో తోడ్పాటు అందించామని గుర్తుచేశారు.

గంట రవికుమార్ గారు చేస్తున్న ఇటువంటి నిరంతర విద్యా సేవలను ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు కొనియాడారు.

67 వసంతాలు పూర్తి చేసుకుని 68వ సంవత్సరంలోకి ఆర్య బాలుర ఉన్నత పాఠశాల

- ఘనంగా వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



మన మీ వార్త నవంబర్07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

కిలావరంగల్ లోని ప్రభుత్వ సహాయక ఆర్య బాలుర ఉన్నత పాఠశాల 67 సంవత్సరాల విద్యా ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని 68వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా శుక్రవారం పాఠశాలలో వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ డాక్టర్ లయన్ గుజ్జారి రమేష్ బాబు అధ్యక్షత వహించగా, ఆర్య బాలుర, బాలికల పాఠశాలల కరస్పాండెంట్ డాక్టర్ లయన్ గుజ్జారి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా ఆకాశవాణి, దూరదర్శన్ ప్రతినిధి పి.వి. మదన్మోహన్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు
టి. నరేందర్ పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు
బి. పూర్ణచందర్, ఉపాధ్యాయులు పి. మనోజ్, .కె. సునీత, జ్యోత్స్న రిటైర్డ్ ఉపాధ్యాయులు డి. శ్యాంసుందర్ తదితరులు హాజరయ్యారు.
తొలుత పాఠశాల వ్యవస్థాపకులు స్వర్గీయ
శ్రీ గుజ్జరి రామన్న, శ్రీమతి యశోద దంపతుల చిత్రపటాలకు అతిథులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా విశిష్ట అతిథి శ్రీ పి.వి. మదన్మోహన్ మాట్లాడుతూ, ఆర్య బాలుర ఉన్నత పాఠశాలతో తనకు గత 25 సంవత్సరాలుగా అనుబంధం ఉందని తెలిపారు. ఈ పాఠశాల వేలాది మంది విద్యార్థులకు విద్యాబోధన అందించి, వారిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యాసేవను ప్రధాన లక్ష్యంగా చేసుకుని ఆర్య విద్యాసంస్థలను సేవాభావంతో నిర్వహిస్తున్న చైర్మన్ డాక్టర్ గుజ్జరి రమేష్ బాబు, కరస్పాండెంట్ డాక్టర్ గుజ్జరి శ్రీధర్ బాబు సేవలను కొనియాడారు.

అనంతరం చైర్మన్, కరస్పాండెంట్‌లను ఘనంగా సత్కరించారు. పాఠశాలలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాలు, బహుమతులు అందజేశారు.

67 సంవత్సరాల సుదీర్ఘ విద్యా ప్రస్థానాన్ని స్మరించుకుంటూ, వ్యవస్థాపకుల ఆశయాలను కొనసాగిస్తూ మరింత మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి.

గుర్రం తండాలో ఘనంగా శ్రీ రఘురామ ట్రేడర్స్ అండ్ ఫెర్టిలైజర్స్ నూతన షాపు ప్రారంభం



మీ వార్త నవంబర్ 7 సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జిల్లా....ఐలాపురం స్టేజ్ గుర్రం తండా మెయిన్ రోడ్ లో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు రైతులకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యం: సురకంటి రఘువరన్ రెడ్డి

గుర్రం తండా మెయిన్ రోడ్డులో శ్రీ రఘురామ ట్రేడర్స్ అండ్ ఫెర్టిలైజర్స్ నూతన షాపును ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు నిర్వాహకులు సురకంటి రఘువరన్ రెడ్డి మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల రైతులు, ప్రజలకు నాణ్యమైన ఎరువులు, ఫెస్టిసైడ్స్ (పురుగుమందులు), వివిధ రకాల విత్తనాలను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు.

ప్రముఖ కంపెనీలకు చెందిన నాణ్యమైన ఉత్పత్తులను సరసమైన ధరలకు అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ సంబంధిత ఉత్పత్తులు ఒకే చోట లభించేలా షాపును ఏర్పాటు చేసినట్లు వివరించారు.

చుట్టుపక్కల గ్రామాల రైతులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శ్రీ రఘురామ ట్రేడర్స్ సేవలను వినియోగించుకోవాలని సురకంటి రఘువరన్ రెడ్డి కోరారు.

పేద విద్యార్థుల చదువుకు అండగా 'గంట రవికుమార్ ఫౌండేషన్'

- శివనగర్ ప్రభుత్వ పాఠశాల పదో తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజుల చెల్లింపు.

- ఆర్థిక ఇబ్బందులతో ఏ ఒక్కరూ చదువుకు దూరం కాకూడదనే సంకల్పం.

మన మీ వార్త నవంబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్క పేద, మధ్యతరగతి విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదనే గొప్ప సంకల్పంతో 'గంట రవికుమార్ ఫౌండేషన్' నిరంతరం విద్యాభివృద్ధికి అండగా నిలుస్తోందని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. గంట రవికుమార్ గారి ఆదేశాల మేరకు వరంగల్ జిల్లాలోని శివనగర్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 60 మంది విద్యార్థినీ విద్యార్థులకు సంబంధించిన పరీక్ష ఫీజును ఫౌండేషన్ సభ్యులు స్వయంగా చెల్లించారు. ఈ ఫీజుకు సంబంధించిన బ్యాంక్ చెక్కును ఫౌండేషన్ సభ్యులు మహమ్మద్ రఫీ, కందుకూరి విజయ్ కుమార్ గార్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేంద్ర స్వామి గారికి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ.. సమాజంలో పేద విద్యార్థులు చదువులో వెనుకబడకుండా, వారి భవిష్యత్తుకు బాటలు వేయడమే లక్ష్యంగా గంట రవికుమార్ గారు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. గత సంవత్సరంలో కూడా పేద విద్యార్థులకు పరీక్ష ఫీజులు అందజేయడంతో పాటు, పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థుల కోసం ఉచిత ట్యూషన్ సెంటర్ ను ఏర్పాటు చేసి వారి ఉన్నత చదువులకు ఎంతగానో తోడ్పాటు అందించామని గుర్తుచేశారు. గంట రవికుమార్ గారు చేస్తున్న ఇటువంటి నిరంతర విద్యా సేవలను ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు కొనియాడారు.

గుర్రం తండాలో ఘనంగా శ్రీ రఘురామ ట్రేడర్స్ అండ్ ఫెర్టిలైజర్స్ నూతన షాపు ప్రారంభం



మీ వార్త నవంబర్ 7 సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జిల్లా....ఐలాపురం స్టేజ్ గుర్రం తండా మెయిన్ రోడ్ లో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు రైతులకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యం: సురకంటి రఘుపరన్ రెడ్డి గుర్రం తండా మెయిన్ రోడ్డులో శ్రీ రఘురామ ట్రేడర్స్ అండ్ ఫెర్టిలైజర్స్ నూతన షాపును ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు నిర్వాహకులు సురకంటి రఘువరన్ రెడ్డి మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల రైతులు, ప్రజలకు నాణ్యమైన ఎరువులు, ఫెస్టిసైడ్స్ (పురుగుమందులు), వివిధ రకాల విత్తనాలను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ప్రముఖ కంపెనీలకు చెందిన నాణ్యమైన ఉత్పత్తులను సరసమైన ధరలకు అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ సంబంధిత ఉత్పత్తులు ఒకే చోట లభించేలా షాపును ఏర్పాటు చేసినట్లు వివరించారు. చుట్టుపక్కల గ్రామాల రైతులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శ్రీ రఘురామ ట్రేడర్స్ సేవలను వినియోగించుకోవాలని సురకంటి రఘువరన్ రెడ్డి కోరారు.

విధుల్లోనే కాదు.. సహోద్యోగి కష్టాల్లోనూ అండగా నిలిచిన సూర్యాపేట జిల్లా పోలీసులు..

- అనారోగ్యానికి గురైన హోంగార్డు బాలకృష్ణ కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం



మీ వార్త నవంబర్ 7 సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సహోద్యోగుల కష్టసుఖాల్లో ఒక కుటుంబంలా అండగా నిలవాలన్న జిల్లా ఎస్పీ గారి పిలుపుతో సూర్యాపేట జిల్లా పోలీసు సిబ్బంది మానవత్వాన్ని చాటుకున్నారు. చివ్వెంల పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న బాలకృష్ణ అకస్మాత్తుగా గుండెపోటుకు గురై అనారోగ్యానికి గురయ్యారు. మెరుగైన వైద్యం కోసం ఆయనను హైదరాబాద్‌లోని ప్రముఖ గ్లెనీగిల్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో బాలకృష్ణ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలనే ఉద్దేశంతో జిల్లా పోలీసు సిబ్బంది, ఒక కుటుంబంలా ఏకమై తమ వంతు సహకారం అందించారు. అందరూ కలిసి సేకరించిన రూ.లక్ష నగదును చివ్వెంల ఎస్సై మహేశ్వర్ బాలకృష్ణ కుటుంబ సభ్యులకు అందజేశారు. సహోద్యోగి కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలవడం పోలీసు కుటుంబంలోని ఐక్యత, మానవత్వానికి నిదర్శనమని ఈ సందర్భంగా ఎస్పి నరసింహ గారు, పోలీసు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా పోలీసు సంఘం అధ్యక్షుడు రమేష్, పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు వృథా కానివ్వం..

ప్రజా విముక్తి పోరాటమే లక్ష్యం

టేకులగూడెంలో విప్లవ అమరవీరులకు ఘన నివాళి..

వారి ఆశయ సాధనకు ఐక్యంగా కదలాలి:

మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

కారేపల్లి : ప్రజల హక్కులు, భూమి, భుక్తి, విముక్తి కోసం తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు ఎన్నటికీ మరువలేనివని, వారు కన్న కలల సమాజ నిర్మాణం కోసం ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పిలుపునిచ్చారు. సింగరేణి మండలం టేకులగూడెం గ్రామంలో శుక్రవారం సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అమరవీరుల సంస్మరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.మాస్‌లైన్ మండల కార్యదర్శి, టేకులగూడెం సర్పంచ్ గుమ్మడి సందీప్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో గ్రామానికి చెందిన అమరవీరులు కామ్రేడ్ స్వర్ణపాక లక్ష్మీనరసి, కామ్రేడ్ పాయం లక్ష్మీనారాయణతో పాటు వివిధ ప్రజా ఉద్యమాల్లో ప్రాణత్యాగం చేసిన విప్లవ వీరులను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు.

పండ్ల వ్యాపారులకు అండగా ఉంటాం...ఉపాధికి ఇబ్బంది కలగనివ్వం!





- డిపో రోడ్డు విస్తరణ నేపథ్యంలో పాత గంజిలో తాత్కాలిక షెడ్ల ఏర్పాటు

- రోడ్డు పనులు పూర్తయ్యాక అదే ప్రాంతంలో శాశ్వత దుకాణాలు

- వ్యాపారులకు ఎమ్మెల్యే మేఘారెడ్డి భరోసా...మున్సిపల్ అధికారులకు కీలక ఆదేశాలు

ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో నవంబర్ 07 మీ వార్త

వనపర్తి టౌన్ న్యూస్ : పట్టణంలో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనుల వల్ల పండ్ల వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు, ఆర్థిక నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణ అభివృద్ధితో పాటు చిరు వ్యాపారుల జీవనోపాధిని కాపాడటం కూడా ప్రభుత్వ బాధ్యతేనని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని డిపో రోడ్డులో పండ్ల వ్యాపారులతో ఎమ్మెల్యే ప్రత్యేకంగా సమావేశమై వారి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పాలిటెక్నిక్ కళాశాల రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా వ్యాపారాలు నిర్వహిస్తున్న వారికి ఇబ్బందులు కలగకుండా వనపర్తి పాత మార్కెట్ యార్డు (పాత గంజి)లో తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేసి వ్యాపారాలు కొనసాగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

తాత్కాలిక షెడ్లు...అనంతరం శాశ్వత దుకాణాలు

రోడ్డు విస్తరణ పనుల కారణంగా వ్యాపారులు ఉపాధి కోల్పోకుండా చూస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. తాత్కాలికంగా పాత గంజిలో దుకాణాలు ఏర్పాటు చేసి వ్యాపారాలు కొనసాగించుకునే అవకాశం కల్పిస్తామని, రోడ్డు విస్తరణ పనులు పూర్తయిన అనంతరం ప్రస్తుతం వ్యాపారాలు నిర్వహిస్తున్న ప్రాంతంలోనే శాశ్వత దుకాణాలు ఏర్పాటు చేసి అందిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనుల సమయంలో చిరు వ్యాపారుల జీవనోపాధికి ఎలాంటి ఆటంకం కలగకుండా మున్సిపల్ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

పట్టణ అభివృద్ధికి అందరి సహకారం అవసరం...

వనపర్తి పట్టణంలో పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీకి అనుగుణంగా రహదారుల విస్తరణ ఎంతో అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మెరుగైన రహదారులు, సులభమైన రవాణా సౌకర్యాలు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం పట్టణ అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు.పట్టణ అభివృద్ధి అనేది ఒక్కరి బాధ్యత కాదని, ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని పేర్కొంటూ రోడ్డు విస్తరణ పనులకు వ్యాపారులు, స్థానిక ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి పనులతో పాటు చిరు వ్యాపారుల ప్రయోజనాలను కూడా దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగుతామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కదిరె రాములు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, జనరల్ సెక్రటరీ బ్రహ్మంచారి, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఏర్పుల రవి యాదవ్, క్రాంతి గౌడ్, యూత్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు శ్రీకాంత్, రఘు యాదవ్, పాల రవి, నక్క రాములు, చుక్క రాజు, బి. కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, పండ్ల వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు..

పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయం







- దీపావళి సందర్భంగా మున్సిపల్ కార్మికులకు స్వీట్ల పంపిణీ

- పట్టణ పరిశుభ్రతలో కార్మికుల పాత్ర మరువలేనిది: కుమార్ భేదడి

ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో నవంబర్ 07 మీ వార్త

వనపర్తి టౌన్ న్యూస్ : పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయమని బీఆర్ఎస్ నాయకుడు కుమార్ భేదడి అన్నారు.వనపర్తి పట్టణ అభివృద్ధిలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హయాంలో చేపట్టిన రహదారుల అభివృద్ధి పనులు పట్టణ రూపురేఖల్లో మార్పునకు దోహదపడ్డాయని పేర్కొన్నారు. అభివృద్ధి చేసిన రహదారులను ప్రతిరోజూ పరిశుభ్రంగా ఉంచుతూ వనపర్తిని క్లీన్ అండ్ గ్రీన్‌గా తీర్చిదిద్దడంలో పారిశుద్ధ్య కార్మికుల కృషి ఎంతో గొప్పదని కొనియాడారు.ఎండా, వానా, పండుగ అనే తేడా లేకుండా ప్రజల ఆరోగ్యం, పట్టణ పరిశుభ్రత కోసం కార్మికులు నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని, వారి సేవలను గుర్తించి గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

కార్మికులతో కలిసి దీపావళి సంబరాలు...

దీపావళి పండుగను పురస్కరించుకుని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను ఆత్మీయంగా కలుసుకున్న కుమార్ భేదడి వారికి స్వీట్ల బాక్సులు పంపిణీ చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని, వారి జీవితాల్లో దీపావళి వెలుగులు నిండాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చీర్ల శ్రీను, దేవర్ల నరసింహ, చీర్ల గోవర్ధన్, బాబు నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు...

అవుసులపల్లిలో పోలీసుల విస్తృత తనిఖీలు..

75 వాహనాలు స్వాధీనం

మెదక్ : నేరాల నియంత్రణ, ప్రజల భద్రత లక్ష్యంగా మెదక్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అవుసులపల్లి గ్రామంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో 90 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం చేపట్టారు. ఈ సందర్భంగా సరైన వాహన పత్రాలు లేని 69 ద్విచక్ర వాహనాలు, రెండు బొలెరోలు, నాలుగు ఆటోలను కలిపి మొత్తం 75 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో భాగంగా నార్కోటిక్ డాగ్ జూబి సహాయంతో ఇళ్లు, పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాల ఉనికిని పరిశీలించారు. ఫింగర్‌ప్రింట్ డివైజ్‌తో వేలిముద్రలను సేకరించి పాత నేరస్థుల వివరాలను గుర్తించే ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలు, బ్యాంకు ఖాతాల వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. చిన్న దూరమైనా హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, స్ట్రాప్ బిగించుకోవడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మహిళలు, బాలికల రక్షణకు సంబంధించిన చట్టాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. 18 ఏళ్లలోపు బాలికతో ఆమె అంగీకారంతో శారీరక సంబంధం పెట్టుకున్నా పోక్సో చట్టం ప్రకారం నేరమేనని, నిందితులకు కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం కోసం డయల్ 112కు ఫోన్ చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించడం తమ ఉద్దేశం కాదని, వారి భద్రత, నేరాల నియంత్రణ కోసమే ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని అదనపు ఎస్పీ తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. గ్రామస్థులకు అందుబాటులో ఉండేందుకు వీఓపీ ఏఎస్ఐ విఠల్‌ను నియమించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు మహేష్, కృష్ణమూర్తి, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



పేదల పాలిట ఆపద్బాంధవుడు..
సేవే లక్ష్యంగా సాగుతున్న తిరుమల మహేష్!

- 67వ వసంతంలోకి అడుగుపెడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుమల మహేష్
- ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ అండ... నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం
- పేదింటి ఆడపడుచుల వివాహాలకు పుస్తెమెట్టెలు, నూతన వస్త్రాల అందజేత
- రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు...రియల్ ఎస్టేట్ రంగంలోనూ తనదైన ముద్ర
- తిరుమల డెవలపర్స్ అధినేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు, శ్రేయోభిలాషుల నుంచి శుభాకాంక్షల వెల్లువ!

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో నవంబర్ 07 మీ వార్త

వనపర్తి టౌన్ న్యూస్ : మనిషికి పదవులు, హోదాలు, ఆస్తిపాస్తులు ఎంత ఉన్నా. ఆపదలో ఉన్న పేదవాడికి అండగా నిలిచినప్పుడే నిజమైన గౌరవం లభిస్తుంది. కష్టాల్లో ఉన్నవారికి నేనున్నానంటూ భరోసా ఇవ్వడం, అవసరమైన సమయంలో చేతనైన సహాయం అందించడం గొప్ప మానవత్వానికి నిదర్శనం. అలాంటి సేవాభావంతో ప్రజలకు చేరువైన వ్యక్తిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, తిరుమల డెవలపర్స్ అధినేత తిరుమల మహేష్ గుర్తింపు పొందారు. 67వ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా ఆయన సేవా ప్రస్థానం, ప్రజలతో ఉన్న అనుబంధం ప్రత్యేకంగా ప్రస్తావించదగినవి.

పేద ప్రజలకు అండగా...సేవా కార్యక్రమాల్లో ముందంజ

తిరుమల మహేష్ అంటే గుర్తుకు వచ్చేది ఆపదలో ఉన్నవారికి అందించే సహాయం. ఎవరికి ఏ కష్టం వచ్చినా తన వంతు బాధ్యతగా స్పందిస్తూ, తనను ఆశ్రయించిన వారికి చేతనైన సహాయం అందించడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తోంది. నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తూ, కష్టాల్లో ఉన్నవారికి ధైర్యం చెప్పడం ద్వారా ఎంతోమంది అభిమానాన్ని సంపాదించుకున్నారు. ముఖ్యంగా నిరుపేద కుటుంబాల్లోని ఆడపడుచుల వివాహాలకు పుస్తెమెట్టెలు, నూతన వస్త్రాలు అందిస్తూ వారి కుటుంబాల్లో సంతోషం నింపుతున్నారు. పేదింటి ఆడబిడ్డల వివాహాలు ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆగిపోకూడదనే మానవతా దృక్పథంతో సహాయం చేయడం ఆయన సేవా గుణానికి నిదర్శనంగా చెప్పవచ్చు.



పదవుల కంటే ప్రజాసేవకే ప్రాధాన్యత...

రాజకీయ రంగంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న తిరుమల మహేష్, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ముందుకు సాగుతున్నారు. స్నేహితులు, బంధుమిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులతో ఆత్మీయ అనుబంధాన్ని కలిగి ఉండటం ఆయనకు ప్రజల్లో ప్రత్యేక స్థానాన్ని కల్పించింది. ఎవరికి ఏ ఆపద వచ్చినా తనకు సాధ్యమైనంత వరకు సహాయం చేయాలనే తపనతో ముందుకు సాగడం ఆయన వ్యక్తిత్వంలోని మరో గొప్ప లక్షణం.

రియల్ ఎస్టేట్ రంగంలోనూ ప్రత్యేక గుర్తింపు...

రాజకీయ, సామాజిక రంగాలతో పాటు వ్యాపార రంగంలోనూ తిరుమల మహేష్ తనదైన ముద్ర వేశారు. తిరుమల డెవలపర్స్ అధినేతగా రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్నత స్థాయికి ఎదుగుతూ, తన అనుభవాన్ని, పరిచయాలను తోటి వారికి ఉపయోగపడేలా ముందుకు సాగుతున్నారు. వృత్తిపరమైన ఎదుగుదలతో పాటు మానవ సంబంధాలకు, సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తోంది.

67వ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షల వెల్లువ...

67వ జన్మదినాన్ని పురస్కరించుకుని తిరుమల మహేష్‌కు రాజకీయ ప్రముఖులు, వివిధ రంగాలకు చెందిన నాయకులు, స్నేహితులు, బంధుమిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, ఆ భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆయనపై ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నారు...

ప్రజాస్వామ్యానికి బీజేపీ తీవ్ర నష్టం చేసింది

న్యూఢిల్లీ : దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలు, రాజ్యాంగ సంస్థలు, దేశ మౌలిక స్వరూపం గత 12 ఏళ్లలో తీవ్రంగా దెబ్బతిన్నాయని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ ఆరోపించారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరిచిందని విమర్శించారు. ప్రజలు ఈ పరిణామాలను క్రమంగా గుర్తిస్తున్నారని, భవిష్యత్తులో ప్రజాస్వామ్యాన్ని, సుపరిపాలనను పునరుద్ధరించేందుకు రాజకీయ పార్టీలు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తన తాజా ఇంటర్వ్యూలో బీజేపీ ప్రభుత్వ పాలన, కాంగ్రెస్ రాజకీయ భవిష్యత్తు, 1975 ఎమర్జెన్సీ, తన వ్యక్తిగత జీవితం, త్వరలో విడుదల కానున్న ఆత్మకథకు సంబంధించిన పలు అంశాలపై ఆమె స్పందించారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలకు తీవ్ర నష్టం

గత పన్నెండేళ్లలో దేశ ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ సంస్థలకు జరిగిన నష్టం అంతా ఇంతా కాదని సోనియా గాంధీ వ్యాఖ్యానించారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలో నుంచి వెళ్లిపోయిన తర్వాత కూడా వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టడం అంత సులభం కాదన్నారు. ఇందుకు సమయం, రాజకీయ పార్టీల నుంచి గట్టి ప్రయత్నం అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రజల్లో అసహనం పెరుగుతోందని, దేశంలో జరుగుతున్న పరిణామాలను వారు అర్థం చేసుకుంటున్నారని చెప్పారు. అయినప్పటికీ దేశ భవిష్యత్తుపై తనకు ఆశావాదం ఉందని, ప్రజలు తిరిగి మెరుగైన పాలనను స్వాగతిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

ప్రతిపక్షాలకు సమాన అవకాశాలు లేవు

కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్తుపై స్పందిస్తూ తాను నిరాశావాదంతో లేనని సోనియా తెలిపారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్‌తో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలకు సమాన అవకాశాలు లభించడం లేదని ఆరోపించారు. ఎన్నికల సంఘం సహా కీలక వ్యవస్థలపై అధికార పార్టీ ప్రభావం ఉందని, ప్రధాన స్రవంతి మీడియా, ఆర్థిక బలం, మతాన్ని రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం వంటి అంశాలు ఎన్నికల పోటీలో అసమానతలకు కారణమవుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు అనేక రకాల వేధింపులు ఎదుర్కొంటున్నప్పటికీ గ్రామస్థాయి నుంచి పార్టీ శ్రేణులు రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం పోరాడుతున్నాయని చెప్పారు. ఇటీవలి కాలంలో పలు ఎన్నికల్లో అక్రమాలు, ఓట్ల చోరీ జరిగాయనే అంశాలు వెలుగులోకి వచ్చాయని ఆరోపిస్తూ, ప్రజలు కూడా వీటిని గుర్తిస్తున్నారని పేర్కొన్నారు. భావసారూప్యత కలిగిన పార్టీలతో కలిసి కాంగ్రెస్ ముందుకు సాగుతోందని, పార్టీ విజయావకాశాలు రోజురోజుకూ మెరుగుపడుతున్నాయని ధీమా వ్యక్తం చేశారు.



ఎమర్జెన్సీపై ఇందిర నిర్ణయాన్ని సమర్థించిన సోనియా

1975లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీపై కూడా సోనియా కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో ప్రజాస్వామ్య హక్కులు పరిమితమైనప్పటికీ, ఇందిరా గాంధీ అనంతరం పరిస్థితులను సమీక్షించి ప్రజాస్వామ్య ప్రక్రియకు తిరిగి వచ్చారని గుర్తుచేశారు. ఎమర్జెన్సీ సమయంలో హేబియస్ కార్పస్ హక్కును కూడా నిలిపివేశారని అంగీకరించారు. అయితే అప్పటి పరిస్థితుల్లో హింసాత్మక నిరసనలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా రవాణా వ్యవస్థలపై దాడులు, అశాంతి వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయని వివరించారు. 1977 మార్చిలో ఎన్నికలు నిర్వహించేందుకు ఇందిర నిర్ణయం తీసుకున్నారని, ఎమర్జెన్సీ కాలంలో జరిగిన అకృత్యాలపై ఆ తర్వాత బహిరంగంగా విచారం వ్యక్తం చేసి క్షమాపణలు చెప్పారని సోనియా వెల్లడించారు.

నవంబర్ 10న ఆత్మకథ విడుదల

తన జీవితంలోని అనేక ఆసక్తికర విషయాలను 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' అనే ఆత్మకథలో పొందుపరిచినట్లు సోనియా తెలిపారు. నవంబర్ 10న ఈ పుస్తకం విడుదల కానుంది. యుద్ధానంతర ఇటలీలో తన బాల్యం, రాజీవ్ గాంధీతో పరిచయం, ప్రేమ, వివాహం, గాంధీ కుటుంబంతో ఏర్పడిన అనుబంధం, భారతీయ సంస్కృతిని అలవర్చుకున్న తీరు వంటి అంశాలను ఇందులో వివరించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీతో తన అనుబంధం, ఆయన కుటుంబం పట్ల ప్రేమ, భారతదేశంతో తనకు ఏర్పడిన అనుబంధం ఈ పుస్తకంలో ప్రధానంగా ఉంటాయని చెప్పారు.

కుటుంబ త్యాగాలే రాజకీయాల్లోకి వచ్చేలా చేశాయి

గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు, ఆ త్యాగాల వెనుక ఉన్న లక్ష్యాలకు ఎదురవుతున్న ముప్పు, కాంగ్రెస్ పార్టీ బలహీనపడుతున్న పరిస్థితులు తనను ప్రజా జీవితంలోకి అడుగుపెట్టేలా చేశాయని సోనియా వెల్లడించారు. ఇంతకాలం తన వ్యక్తిగత జీవిత విశేషాలను బహిరంగంగా పంచుకోవడానికి ఆసక్తి చూపలేదని, ఇప్పుడు తన జీవిత ప్రయాణాన్ని పుస్తక రూపంలో ప్రజల ముందుకు తీసుకురావాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. 2004లో యూపీఏ అధికారంలోకి వచ్చినప్పుడు ప్రధాని పదవిని స్వీకరించకపోవడంపై కూడా స్పందించారు. అప్పటి ప్రభుత్వంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా, తాను పార్టీ నాయకురాలిగా వేర్వేరు బాధ్యతలు నిర్వహించామని, ఆ అనుభవం సానుకూలంగా ఉందని పేర్కొన్నారు.

సోనియా వ్యాఖ్యలపై బీజేపీ ఎదురుదాడి

సోనియా గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు కూడా స్పందించారు. ఎమర్జెన్సీ కాలంలో ప్రజాస్వామ్య హక్కులను అణచివేసిన విషయాన్ని ఆమె గుర్తుచేసుకోవాలని కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ హితవు పలికారు. అప్పట్లో వేలాది మంది ప్రతిపక్ష నాయకులను జైళ్లలో పెట్టారని, జర్నలిస్టుల గొంతుకలను నొక్కేశారని విమర్శించారు. దీంతో ప్రజాస్వామ్య పరిరక్షణ అంశంపై కాంగ్రెస్, బీజేపీ మధ్య రాజకీయ విమర్శలు మరోసారి వేడెక్కాయి.

బాధిత కుటుంబానికి అండగా ఎస్ ఆర్ ఫౌండేషన్

లింగాయిపల్లిలో చెరువులో మునిగి తల్లీకూతుళ్ల మృతి..
కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



కామారెడ్డి : కామారెడ్డి మండలం లింగాయిపల్లి గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న విషాదకర ప్రమాదంలో సోమిశెట్టి మల్లేశం భార్య సోమిశెట్టి రజిత (40), ఆమె తండ్రి శంకరి పెద్ద నర్సయ్య (60) ప్రమాదవశాత్తు కోటాల్‌పల్లి చెరువులో నీట మునిగి మృతి చెందిన ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు ప్రాణాలు కోల్పోవడంతో ఆ కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది.

ఈ కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచేందుకు ఎస్ ఆర్ ఫౌండేషన్ ముందుకొచ్చి మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందించింది. మృతి చెందిన రజిత భర్త సోమిశెట్టి మల్లేశంను పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధలో ఉన్న కుటుంబానికి భరోసా కల్పిస్తూ తమ వంతు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జిల్లా గౌరవ అధ్యక్షులు మామిండ్ల అంజయ్య, మాజీ సర్పంచ్ కిషన్ గౌడ్, ఉప సర్పంచ్ సోమిశెట్టి రవి, తుజల్పూర్ మాజీ సర్పంచ్ చెల్లాపురం వెంకట్ గౌడ్, క్యాసంపల్లి తండా సర్పంచ్ భూక్యా శ్రీనునాయక్, హెచ్. శ్రీనివాస్ రెడ్డి (ఐస్‌క్రీం), ఏ. లక్ష్మణ్ గౌడ్, జి. భాస్కర్ రెడ్డి, పి. రాజ్‌గోపాల్ రెడ్డి, సోమిశెట్టి సాయిలు, సోమిశెట్టి దేవేందర్, వార్డు సభ్యుడు స్వామి, తోట మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆపద సమయంలో ఆర్థిక సహాయం అందించిన ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులకు, సహకరించిన పెద్దలకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో బాధితులకు అండగా నిలవడమే నిజమైన మానవత్వమని ఈ సహాయ కార్యక్రమం చాటిచెప్పింది.

గాంధీ, నెహ్రూల స్థాయి మోదీకి ఎప్పటికీ రాదు!



కొచ్చి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ ప్రభుత్వంపై కామ్రేడ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూలతో పోలిస్తే మోదీ స్థాయి ఎప్పటికీ సరిపోదని వ్యాఖ్యానించారు. మోదీ మరో 120 ఏళ్లు అధికారంలో కొనసాగినా ఆ మహానేతలు దేశానికి చేసిన సేవలకు సమానమైన సేవలు చేయలేరని విమర్శించారు. స్వాతంత్ర్య పోరాటంలో మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న భావజాల సంస్థ పాత్రపై కూడా అభ్యంతరాలు వ్యక్తం చేశారు. శనివారం కేరళలోని కొచ్చిలో నిర్వహించిన 'జంతర్ మంతర్ ఎట్ కొచ్చి' నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

గాంధీ దేశ ఆత్మ.. అంబేద్కర్ వెన్నెముక

మహాత్మా గాంధీని భారతదేశ ఆత్మగా, డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను దేశ వెన్నెముకగా, జవహర్‌లాల్ నెహ్రూను దేశ మేధస్సుగా అభిజీత్ దీప్కే అభివర్ణించారు. ఈ ముగ్గురు మహానేతలు దేశ నిర్మాణానికి చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న భావజాల సంస్థ ఎలాంటి పాత్ర పోషించలేదని, వలస పాలకులకు సేవ చేయడానికే పరిమితమైందని ఆరోపించారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహానేతలు పోరాడుతుంటే, అప్పటి ఆ సంస్థ బ్రిటిష్ పాలకులకు అనుకూలంగా వ్యవహరించిందని విమర్శించారు.

ఓటు హక్కును హరిస్తున్నారా?

ప్రజల ఓటు హక్కును నియంత్రించేందుకు ప్రధాని మోదీ, బీజేపీ ప్రయత్నిస్తున్నారని దీప్కే ఆరోపించారు. ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్×=) ప్రక్రియను ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేందుకు ఉపయోగిస్తున్నారని విమర్శించారు. ఈ ప్రక్రియ పేరుతో దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఓటర్ల పేర్లు తొలగించారని ఆరోపించారు. స్వతంత్ర, నిష్పక్షపాత ఎన్నికల వ్యవస్థ ఏర్పడే వరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

త్రివర్ణ పతాకం ఎగురవేస్తూనే ఉంటా

త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసినందుకు తనను, తన ఇద్దరు సోదరులను జైలులో పెట్టారని అభిజీత్ దీప్కే వెల్లడించారు. దేశంలోని ప్రతి ప్రాంతంలోనూ జాతీయ జెండాను ఎగురవేస్తానని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనక్కి తగ్గేది లేదని ప్రకటించారు. తనను ఢిల్లీ, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు సహా దేశంలోని ఏ ప్రాంతంలోనైనా అరెస్టు చేసుకోవచ్చని సవాల్ విసిరారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా మళ్లీ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తానని స్పష్టం చేశారు.

ప్రకాశ్ రాజ్ ఆహ్వానంతో కొచ్చికి

కేరళలోని కొచ్చిలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి స్థానిక నిర్వాహకులతో పాటు ప్రముఖ నటుడు, సామాజిక కార్యకర్త ప్రకాశ్ రాజ్ తనను ఆహ్వానించారని దీప్కే తెలిపారు. వారి ఆహ్వానం మేరకే తాను కొచ్చికి వచ్చినట్లు చెప్పారు. దేశంలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగే వరకు ఎస్ఐఆర్‌పై తమ ఉద్యమం కొనసాగుతుందని పునరుద్ఘాటించారు. ప్రజాస్వామ్య పరిరక్షణే తమ ఉద్యమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

చమురు శుద్ధిలో భారత్ దూకుడు..



ముడి చమురు అవసరాల్లో దాదాపు 88 శాతం దిగుమతులపైనే ఆధారపడుతున్న భారత్.. శుద్ధి చేసిన పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతుల్లో మాత్రం ప్రపంచంలో కీలక శక్తిగా ఎదుగుతోంది. అమెరికా, ఐరోపా దేశాలు చమురు శుద్ధి సామర్థ్యాన్ని తగ్గించుకుంటుంటే.. భారత్ మాత్రం దాన్ని విస్తరిస్తోంది. దీంతో అంతర్జాతీయ చమురు మార్కెట్‌లో దేశానికి వ్యూహాత్మక ఆధిక్యం లభిస్తోందని 'ఇండియా నెరేటివ్' కథనం విశ్లేషించింది. 2026 ఏప్రిల్ నాటికి భారత్ చమురు శుద్ధి సామర్థ్యం ఏడాదికి 267.1 మిలియన్ టన్నులుగా ఉంది. రోజుకు సుమారు 53 నుంచి 56 లక్షల బ్యారెళ్లకు సమానమైన ఈ సామర్థ్యంతో ప్రపంచంలో నాలుగో స్థానంలో నిలిచింది. అమెరికా, చైనా, రష్యా తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. 2030 నాటికి శుద్ధి సామర్థ్యాన్ని 300 మిలియన్ టన్నులకు పెంచాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. దీర్ఘకాలంలో 400 మిలియన్ టన్నులకు చేర్చాలని భావిస్తోంది. భారత్ రోజుకు 54 నుంచి 56 లక్షల బ్యారెళ్ల ముడి చమురును దిగుమతి చేసుకుంటోంది. ఇందులో రష్యా వాటా ఇటీవల 18 నుంచి 20 లక్షల బ్యారెళ్లుగా ఉంది. మొత్తం దిగుమతుల్లో ఇది దాదాపు 35 శాతం. గతంలో ఈ వాటా 50 శాతాన్ని దాటిన సందర్భాలున్నాయి. ధరల ఆధారంగా భారత్ కొనుగోళ్ల నిర్ణయాలు తీసుకుంటోందని కథనం పేర్కొంది. మరోవైపు శుద్ధి చేసిన పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతుల ద్వారా భారత్‌కు భారీ ఆదాయం వస్తోంది. 2026 సెప్టెంబర్‌తో ముగిసిన ఆరు నెలల్లో ఈ ఎగుమతుల విలువ 27.2 బిలియన్ డాలర్లకు చేరింది. ఇందులో డీజిల్ వాటా 12.6 బిలియన్ డాలర్లు. సెప్టెంబర్‌లో రోజుకు సుమారు 6.2 లక్షల బ్యారెళ్ల డీజిల్‌ను భారత్ ఎగుమతి చేసింది. ఇందులో దాదాపు సగం ఐరోపా దేశాలకే వెళ్లింది. రష్యా ఉత్పత్తులపై పరిమితులు, ఐరోపాలో రిఫైనరీల మూసివేత, మధ్యప్రాచ్యంలో నిర్వహణ పనుల కారణంగా ఏర్పడిన కొరతను భారత ఎగుమతులు కొంతవరకు భర్తీ చేస్తున్నాయి. రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో భారత్‌పై అమెరికా ఆంక్షలు, సుంకాల ఒత్తిడి తెస్తున్నా.. భారత రిఫైనరీల్లో శుద్ధి చేసిన ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్‌లో ఇంధన సరఫరాకు ఉపయోగపడుతున్నాయని కథనం విశ్లేషించింది. ఇంధన ధరలు పెరిగినప్పుడు అమెరికా కూడా కొన్ని ఆంక్షల విషయంలో మినహాయింపులు ఇచ్చిందని గుర్తుచేసింది. భారత్ రిఫైనింగ్ సామర్థ్యం పెరిగితే ప్రపంచ మార్కెట్‌లో సరఫరా సమతుల్యతను ప్రభావితం చేసే స్థాయిలో దేశం నిలుస్తుందని పేర్కొంది.

ఈ20 పేరుతో ప్రజలకు 420 మోసం చేస్తున్నారా?

న్యూఢిల్లీ : దేశంలో ఈ20 పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమం అంశం రాజకీయ దుమారం రేపుతోంది. పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలపాల్సి ఉండగా, అంతకుమించి మిశ్రమం చేస్తున్న చమురు కంపెనీలపై కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. కర్ణాటకలో నిర్వహించిన పరీక్షల్లో పలు పెట్రోల్ నమూనాల్లో నిర్దేశిత పరిమితికి మించి ఇథనాల్ ఉన్నట్లు వెల్లడైందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై శనివారం ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. మరోవైపు, రాహుల్ ఆరోపణలను ప్రభుత్వ రంగ చమురు సంస్థలు ఖండించడంతో ఈ వివాదం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

ఈ20 కాస్త 420గా మారింది!

పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలుపుతున్నామని కేంద్రం చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి మరోలా ఉందని రాహుల్ గాంధీ ఆరోపించారు. కర్ణాటక ప్రభుత్వం ఏడు జిల్లాల నుంచి సేకరించిన 14 పెట్రోల్ నమూనాలను గుర్తింపు పొందిన ప్రయోగశాలల్లో పరీక్షించగా, 11 నమూనాల్లో ఇథనాల్ శాతం 20 శాతానికి మించి ఉన్నట్లు పేర్కొన్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీఎల్) నమూనాలో 31.2 శాతం, హిందుస్థాన్ పెట్రోలియం (హెచ్‌పీసీఎల్) నమూనాలో 30.5 శాతం ఇథనాల్ ఉన్నట్లు పరీక్షల్లో తేలిందని వెల్లడించారు. భారత్ పెట్రోలియం (బీపీసీఎల్), నయారా, షెల్ సంస్థలపైనా ఆరోపణలు చేశారు. ఈ20 పేరుతో విక్రయిస్తున్న ఇంధనం 420గా మారిందంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అధిక శాతం ఇథనాల్ కలిగిన పెట్రోల్ వల్ల వాహనదారులు నష్టపోతున్నారని రాహుల్ విమర్శించారు. ఇథనాల్ మిశ్రమాన్ని తట్టుకునే సామర్థ్యం లేని వాహనాల్లో ఈ ఇంధనాన్ని వినియోగిస్తే ఇంజిన్ పనితీరుపై ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. మైలేజీ తగ్గడంతో పాటు వాహనాల నిర్వహణ, మరమ్మతుల ఖర్చులు పెరుగుతాయని ఆరోపించారు.

మేడిగడ్డ వద్దే వారికి సరైన శిక్ష

-మొదటిపేజీ తరువాయి

పరిశీలించారు. బహిరంగ సభలో ప్రసంగించిన సీఎం గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. అనంతరం ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయం, సాగునీటి వినియోగం, భవిష్యత్తు పంటల ప్రణాళికపై మాట్లాడారు.

కట్టామని గొప్పలు.. కూలితే బాధ్యత లేదా?

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో తామే గొప్పగా నిర్మించామని చెప్పుకున్న బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడంతో బాధ్యత తీసుకోవడం లేదని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టును పక్కనుండి నిర్మించానని హరీశ్‌రావు గొప్పలు చెప్పుకున్నారని, తన పేరు హరీశ్‌రావు కాదని, కాళేశ్వరరావు అని చెప్పుకునే స్థాయిలో ప్రచారం చేసుకున్నారని ఎద్దేవా చేశారు.

మేడిగడ్డ బ్యారేజీలో నీళ్లు నిల్వ చేయలేని పరిస్థితి ఏర్పడితే కన్నెపల్లి పంపులు ఎలా పనిచేస్తాయని ప్రశ్నించారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోనూ నీటిని నిల్వ చేయలేని దుస్థితి నెలకొందన్నారు. మేడిగడ్డతో సంబంధం లేకుండా నీటిని ఎత్తిపోసే అవకాశం ఉంటే అసలు ఆ బ్యారేజీని ఎందుకు నిర్మించారని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మేడిగడ్డ వద్ద వారిని పాతిపెట్టడమే సరైన శిక్ష అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

పాలమూరును పదేళ్లు పట్టించుకోలేదు

గత పదేళ్లలో పాలమూరు జిల్లాను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని సీఎం ఆరోపించారు. కొడంగల్ నియోజకవర్గానికి నీళ్లు, నిధులు, ప్రాజెక్టులు అందించడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోతున్న రైతులకు తమ ప్రభుత్వం ఎకరాకు రూ.20 లక్షల పరిహారం అందిస్తోందని, గతంలో ఎకరాకు రూ.2 లక్షలు ఇవ్వడానికి కూడా అప్పటి ప్రభుత్వానికి మనసు



రాలేదని విమర్శించారు. కొడంగల్‌లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై కొందరు తమ పత్రికల ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్నామని, మూడేళ్లలో ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా అభివృద్ధికి కృషి చేస్తున్నానని పేర్కొన్నారు.

లగచర్లపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు

లగచర్ల విషయంలోనూ ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేసి రైతులను భయభ్రాంతులకు గురిచేశాయని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఢిల్లీ, నొయిడా తరహాలో హైదరాబాద్--లగచర్ల ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. లగచర్లలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద పెద్ద కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు. హకీంపేటలో సుమారు 250 ఎకరాల్లో ఎడ్యుకేషన్ హబ్ నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఉన్నత విద్యాసంస్థలన్నీ ఒకే ప్రాంతంలో ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. ఈ నెల 9న కొడంగల్‌లో రూ.10 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు.

తాండూరు కందిపప్పుకు అంతర్జాతీయ గుర్తింపు

తాండూరు కందిపప్పు నాణ్యతకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించిందని ముఖ్యమంత్రి కొనియాడారు. ఇప్పటికే తాండూరు కందిపప్పు అనేక దేశాలకు ఎగుమతి అవుతోందని, ఈ ప్రాంత రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు మరింత అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ విమర్శల్లో భాగంగా కేటీఆర్‌పై కూడా సీఎం ఘాటు వ్యాఖ్యలు చేశారు. వేషాలు మార్చినంత మాత్రాన కేటీఆర్ ఎప్పటికీ రేవంత్‌రెడ్డి కాలేరని అన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ కుటుంబం చేసిన తప్పులను ఎప్పటికీ మర్చిపోరని వ్యాఖ్యానించారు. ఇసుక వ్యాపారానికి అడ్డుగా ఉన్నారని నేరెళ్ల దళితులను వేధించిన ఘటనను, గిట్టుబాటు ధర అడిగిన రైతులకు ఖమ్మంలో బేడీలు వేసిన ఘటనను ప్రజలు ఇంకా గుర్తుంచుకున్నారని పేర్కొన్నారు.

ఎల్‌నినోపై అప్రమత్తంగా ఉండాలి

రానున్న రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశాలున్నాయని, రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రేవంత్‌రెడ్డి సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా కరవు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, అయితే తెలంగాణలోనే కరవు వచ్చినట్లు బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. యాసంగి సీజన్‌లో ఆరుతడి పంటలకే ప్రాధాన్యం ఇవ్వాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. జులై వరకు వర్షాలు కురిసే అవకాశాలు తక్కువగా ఉన్నాయనే అంచనాల నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతిపక్ష నేతల మాటలు నమ్మి రైతులు నష్టపోవద్దని అన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రైతులు, అధికారులు, ప్రభుత్వం సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు తమకు ఓటు వేయలేదనే కారణంతో కేసీఆర్ కుటుంబం వారిపై కక్ష పెంచుకుందని, అబద్ధపు ప్రచారంతో ప్రజలను గందరగోళానికి గురిచేసే ప్రయత్నం చేస్తోందని సీఎం ఆరోపించారు. రైతుల సంక్షేమం, సాగునీటి వినియోగం, ప్రాంతీయ అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.

నాలుగు నగరాలకు ఇందిరమ్మ టవర్స్!

-మొదటిపేజీ తరువాయి

అంతస్తుల విధానంలో నిర్మించనున్నారు. ఇందుకోసం ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో అనువైన స్థలాల గుర్తింపు ప్రక్రియ చేపట్టారు. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలో టవర్స్ నిర్మాణానికి అవసరమైన స్థలాలను గుర్తించడంపై వరంగల్, హనుమకొండ జిల్లాల రెవెన్యూ అధికారులు దృష్టి సారించారు. వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలతో పాటు గ్రేటర్ వరంగల్‌లో విలీనమైన 42 గ్రామాల పరిధిలోని అర్హులకు ఈ పథకం వర్తించే అవకాశం ఉంది. స్థలాన్ని ప్రభుత్వం ఉచితంగా కేటాయించడంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల వరకు రాయితీ అందించనుంది. మిగిలిన నిర్మాణ వ్యయాన్ని లబ్ధిదారులే భరించాల్సి ఉంటుంది.

30 వేలకు పైగా దరఖాస్తులు

గ్రేటర్ వరంగల్ పరిధిలో రెండు పడక గదుల ఇళ్ల కోసం ఇప్పటికే 30 వేలకు పైగా దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. వీరిలో చాలామంది ఇందిరమ్మ ఇళ్ల పథకంలోని ఎల్-2 జాబితాలో ఉన్నారు. ముఖ్యంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో సుమారు 20 వేల మంది లబ్ధిదారులు ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నారు.

నిబంధనల ప్రకారం ఇంటింటి సర్వే నిర్వహిస్తే వీరిలో 10 వేల నుంచి 12 వేల మంది వరకు అర్హులుగా గుర్తించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే దూపకుంటలో 2 వేల ఇళ్లు, తిమ్మాపూర్‌లో 320, దేశాయిపేటలో 200, పైడిపల్లిలో 70 ఇళ్లు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. గత ఏడాది నుంచి లబ్ధిదారులు ఇళ్ల కేటాయింపు కోసం ఎదురుచూస్తున్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఇళ్ల పంపిణీ ప్రక్రియ పలుమార్లు వాయిదా పడటంతో ఆశావహుల్లో నిరీక్షణ కొనసాగుతోంది.



లబ్ధిదారుల ఎంపిక కోసం ఇంటింటి సర్వే కూడా పూర్తయినట్లు తెలుస్తోంది.

దీపావళిలోగా నోటిఫికేషన్?

ఇందిరమ్మ టవర్స్ పథకానికి సంబంధించి అర్హతలు, లబ్ధిదారుల ఎంపిక విధివిధానాలను అధికారులు ఖరారు చేస్తున్నారు. హైదరాబాద్ క్యూర్ పరిధిలో అనుసరిస్తున్న విధానాలను పరిశీలించి, మిగిలిన నాలుగు కార్పొరేషన్లకు అనుగుణంగా మార్పులు చేయాలని భావిస్తున్నారు. క్యూర్ పరిధిలో ఒక్కో లబ్ధిదారుడు రూ.6 లక్షల వరకు వాటా చెల్లించే విధానం ఉండగా, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, నల్గొండల్లో లబ్ధిదారుల వాటాను కొంత తగ్గించే అవకాశముందని సమాచారం. ఈ నాలుగు నగరాల్లో స్థలాల గుర్తింపు, అర్హతల ఖరారు, ఇతర పరిపాలనాపరమైన ప్రక్రియలు పూర్తయిన తర్వాత నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేస్తామని ప్రకటించడంతో లబ్ధిదారుల్లో ఆశలు పెరిగాయి. ఈ నగరాల్లో పథకం అమలు పూర్తయిన తర్వాత రాష్ట్రంలోని ఇతర జిల్లా కేంద్రాలకు కూడా ఇందిరమ్మ టవర్స్ పథకాన్ని విస్తరించే అవకాశాలను ప్రభుత్వం పరిశీలించనుంది. పట్టణ ప్రాంతాల్లో సొంత ఇల్లు లేని అల్పాదాయ కుటుంబాలకు అందుబాటు ధరలో గృహవసతి కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం. నోటిఫికేషన్ విడుదలైతే అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు మార్గం సుగమం కానుంది.

దక్షిణాదికి బుల్లెట్ రైలు కానుక

న్యూఢిల్లీ: దక్షిణ భారతదేశంలో రైల్వే ప్రయాణ ముఖచిత్రం మారనుంది. ప్రధాన నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించేలా హైస్పీడ్ రైలు కారిడార్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా బెంగళూరు, హైదరాబాద్, అమరావతి, చెన్నై నగరాలను అనుసంధానించే దక్షిణాది బుల్లెట్ రైలు కారిడార్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆమోదం తెలిపినట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. నవంబర్ 1న బెంగళూరు--ముంబై వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ వివరాలు ప్రకటించారు. ఈ హైస్పీడ్ రైలు కారిడార్ అందుబాటులోకి వస్తే బెంగళూరు--హైదరాబాద్ మధ్య ప్రయాణ సమయం సుమారు 2 గంటల 10 నిమిషాలకు తగ్గనుంది. బెంగళూరు--చెన్నై మధ్య ప్రయాణానికి కేవలం 73 నిమిషాలే పట్టనుంది. దీంతో ఐటీ, పారిశ్రామిక, వాణిజ్య రంగాల్లో కీలకంగా ఉన్న ఈ నగరాల మధ్య రాకపోకలు మరింత వేగవంతం కానున్నాయి. అయితే ప్రాజెక్టు నిర్మాణం, తుది మార్గం, స్టేషన్లు, పనుల ప్రారంభం, పూర్తయ్యే తేదీలపై మరిన్ని అధికారిక వివరాలు వెలువడాల్సి ఉంది.

దక్షిణాదిలో హైస్పీడ్ రైలు నెట్‌వర్క్

బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి ప్రధాన నగరాలను అనుసంధానించడం ద్వారా దక్షిణ భారతదేశంలో సమగ్ర ఆర్థిక ప్రాంతం అభివృద్ధి చెందుతుందని కేంద్రం భావిస్తోంది. ఈ నగరాల మధ్య వేగవంతమైన రవాణా సదుపాయాలు ఏర్పడితే ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, పర్యాటకులకు ఎంతో ప్రయోజనం కలగనుంది. ముఖ్యంగా హైదరాబాద్, బెంగళూరు మధ్య ఐటీ, స్టార్టప్, ఫార్మా, కార్పొరేట్ రంగాల్లో ఇప్పటికే ఉన్న వ్యాపార సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి. చెన్నైలోని ఆటోమొబైల్, తయారీ పరిశ్రమలకు బెంగళూరులోని సాంకేతిక, కార్పొరేట్ రంగాలతో వేగవంతమైన అనుసంధానం ఏర్పడుతుంది.



అలాగే హైదరాబాద్ నుంచి కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలకు ప్రయాణం సులభతరం కానుంది.

ఏడు హైస్పీడ్ కారిడార్లకు బడ్జెట్‌లో ప్రతిపాదన

2026-27 కేంద్ర బడ్జెట్‌లో దేశవ్యాప్తంగా ఏడు హైస్పీడ్ రైలు కారిడార్ల అభివృద్ధిని కేంద్రం ప్రకటించింది. వీటిని ప్రధాన నగరాల మధ్య ఆర్థిక వృద్ధికి దోహదపడే కనెక్టర్లుగా రూపొందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మొత్తం సుమారు 4,000 కిలోమీటర్ల మేర ఈ కారిడార్లు విస్తరించనున్నాయి. వీటి ద్వారా దాదాపు రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించే అవకాశం ఉందని కేంద్రం అంచనా వేస్తోంది.

ప్రతిపాదించిన ఏడు కారిడార్లు ఇవే:

ముంబై-పుణె, పుణె-హైదరాబాద్, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, చెన్నై-బెంగళూరు, ఢిల్లీ-వారణాసి, వారణాసి-సిలిగురి ఈ మార్గాల్లో ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అంచనా ప్రయాణ సమయాల ప్రకారం పుణె-హైదరాబాద్ మధ్య 1 గంట 55 నిమిషాలు, హైదరాబాద్-చెన్నై మధ్య 2 గంటల 55 నిమిషాలు, ముంబై-పుణె మధ్య 48 నిమిషాలు, ఢిల్లీ--వారణాసి మధ్య 3 గంటల 50 నిమిషాలు, వారణాసి--సిలిగురి మధ్య 2 గంటల 55 నిమిషాలు పట్టే అవకాశం ఉంది.

ఇప్పటికే నిర్మాణంలో ముంబై--అహ్మదాబాద్ బుల్లెట్ రైలు

భారతదేశపు తొలి బుల్లెట్ రైలు ప్రాజెక్టుగా ముంబై--అహ్మదాబాద్ హైస్పీడ్ రైలు కారిడార్ నిర్మాణం కొనసాగుతోంది. సుమారు 508 కిలోమీటర్ల పొడవైన ఈ ప్రాజెక్టును గంటకు 320 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో రైళ్లు నడిచేలా రూపొందిస్తున్నారు. ఈ మార్గంలో మొత్తం 12 స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నారు. మహారాష్ట్రలో నాలుగు, గుజరాత్‌లో ఎనిమిది స్టేషన్లు ఉండనున్నాయి.

ఆర్థిక రంగానికి కొత్త ఊతం

హైస్పీడ్ రైలు కారిడార్లు అందుబాటులోకి వస్తే నగరాల మధ్య దూరం తగ్గడంతో పాటు ఆర్థిక కార్యకలాపాలు వేగవంతం కానున్నాయి. ఉద్యోగ, వ్యాపార అవకాశాలు పెరగడంతో పాటు పారిశ్రామిక పెట్టుబడులకు కూడా ప్రోత్సాహం లభించనుంది. ముఖ్యంగా హైదరాబాద్--బెంగళూరు మధ్య వేగవంతమైన రైలు కనెక్టివిటీ ఏర్పడితే తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మధ్య వాణిజ్య సంబంధాలు మరింత విస్తరించే అవకాశం ఉంది. దక్షిణాదిలో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, అమరావతి నగరాలు మరింత చేరువ కావడంతో ప్రాంతీయ అభివృద్ధికి కొత్త మార్గాలు ఏర్పడనున్నాయి.

ఎమ్మెల్సీ ఓటు కోసం పట్టభద్రుల క్యూ!

-మొదటిపేజీ తరువాయి

1,51,596 దరఖాస్తులు వచ్చాయి. మేడ్చల్-మల్కాజిగిరిలో 1,41,808, హైదరాబాద్‌లో 1,04,349 మంది ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 45,611, నాగర్‌కర్నూలులో 43,667, వికారాబాద్‌లో 40,147, వనపర్తిలో 29,155, జోగులాంబ గద్వాలలో 22,974, నారాయణపేటలో 20,087 దరఖాస్తులు అందాయి. ఈ నియోజకవర్గంలో రంగారెడ్డి జిల్లా అగ్రస్థానంలో ఉండగా, నారాయణ పేటలో అత్యల్పంగా దరఖాస్తులు వచ్చాయి.

వరంగల్-ఖమ్మం-నల్గొండకు 6.70 లక్షలు

వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి మొత్తం 6,70,367 ఫామ్-18 దరఖాస్తులు అందాయి. జిల్లాలవారీగా నల్గొండలో అత్యధికంగా 1,14,525 దరఖాస్తులు వచ్చాయి. ఖమ్మంలో 1,09,971, సూర్యాపేటలో 73,990, హనుమకొండలో 68,056, వరంగల్‌లో 66,957, భద్రాద్రి కొత్తగూడెంలో 57,370, మహబూబాబాద్‌లో 53,718, యాదాద్రి భువనగిరిలో 49,789, జనగామలో 35,418 దరఖాస్తులు అందాయి. జయశంకర్ భూపాలపల్లిలో 17,907, ములుగులో 15,337, సిద్దిపేటలో 7,329 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ఈ నియోజకవర్గంలో సిద్దిపేట జిల్లా అత్యల్ప దరఖాస్తులతో చివరి స్థానంలో నిలిచింది.

గత ఎన్నికల కంటే పెరిగిన స్పందన

2021 పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గంలో 5,76,462 దరఖాస్తులు అందగా, ఈసారి 5,99,394కు పెరిగాయి. అంటే గతంతో పోలిస్తే 22,932 దరఖాస్తులు అదనంగా వచ్చాయి. వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గంలో గత ఎన్నికలప్పుడు 5,63,282 దరఖాస్తులు రాగా, ఈసారి 6,70,367కు చేరాయి. గతంతో పోలిస్తే 1,07,085 దరఖాస్తులు పెరిగాయి. రెండు నియోజకవర్గాలను కలిపి చూస్తే గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి 1,30,017 దరఖాస్తులు అధికంగా అందాయి.

పరిశీలనలో మందకొడి.. ఆమోదం పొందినవి 3.49 లక్షలే

దరఖాస్తుల స్వీకరణ ముగిసినప్పటికీ వాటి పరిశీలన ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 1,15,350 దరఖాస్తులు మాత్రమే ఆమోదం పొందాయి. వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గంలో 2,33,861 దరఖాస్తులకు ఆమోదం లభించింది. రెండు నియోజకవర్గాల్లో కలిపి 3,49,211 దరఖాస్తులు మాత్రమే ఆమోదం పొందగా, మిగిలిన వాటి పరిశీలన కొనసాగుతోంది.

నవంబర్ 25న ముసాయిదా ఓటరు జాబితా

ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు, జాబితా రూపకల్పనకు సంబంధించి ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ నెల 25న ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేయనున్నారు. అదే రోజు నుంచి డిసెంబర్ 10 వరకు జాబితాపై అభ్యంతరాలు, క్లెయిమ్‌లను స్వీకరిస్తారు. ఈ సమయంలో కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు కూడా అవకాశం ఉంటుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సుదర్శన్‌రెడ్డి తెలిపారు.

డిసెంబర్ 30న తుది జాబితా

అభ్యంతరాలు, క్లెయిమ్‌ల పరిశీలన అనంతరం డిసెంబర్ 30న తుది ఓటరు జాబితాను ప్రకటించనున్నారు. అయితే ఆ తర్వాత కూడా గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని సీఈవో స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల దాఖలుకు నిర్ణయించిన చివరి తేదీ వరకు అర్హులైన పట్టభద్రులు ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దీంతో ప్రస్తుతం దరఖాస్తు చేయలేకపోయిన అర్హులైన పట్టభద్రులకు మరో అవకాశం అందుబాటులో ఉండనుంది.

11న తమ్మిడికుంట చెరువు ప్రారంభం

పునరుద్ధరించిన చెరువును ప్రారంభించనున్న సీఎం

ఏర్పాట్లను పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్: మాదాపూర్‌లోని తమ్మిడికుంట చెరువు ఈ నెల 11న ప్రారంభం కానుంది. హైడ్రా ఆధ్వర్యంలో పునరుద్ధరించిన ఈ చెరువును ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. చెరువు పునరుద్ధరణ పనులు, పరిసరాల అభివృద్ధి, ప్రారంభోత్సవానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. నగరంలోని చెరువుల పరిరక్షణ, ఆక్రమణల తొలగింపు, నీటి వనరుల పునరుద్ధరణ లక్ష్యంగా హైడ్రా చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా తమ్మిడికుంట చెరువును అభివృద్ధి చేశారు. చెరువుల పూర్వ వైభవాన్ని తీసుకురావడంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశం. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అధికారులు ప్రారంభోత్సవ ఏర్పాట్లను వేగవంతం చేస్తున్నారు.

గంజాయి సామ్రాజ్యాన్ని నడిపిన మహిళా డాన్ అరెస్ట్!

30 కేసులు.. 13 కేసుల్లో పరారీ.. తొమ్మిదేళ్లుగా అక్రమ వ్యాపారం..

గంజాయి సొమ్ముతో భారీగా ఆస్తులు కూడబెట్టిందా? ఈగల్ ఫోర్స్ దర్యాప్తు

గంజాయి సామ్రాజ్యాన్ని నడిపిన మహిళా డాన్ అరెస్ట్!

హైదరాబాద్: తెలంగాణలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ఈగల్ ఫోర్స్ మరో కీలక చర్య చేపట్టింది. గత తొమ్మిదేళ్లుగా గంజాయి అక్రమ వ్యాపారంలో కొనసాగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మహిళను అరెస్టు చేసింది. నానక్‌రామ్‌గూడకు చెందిన 51 ఏళ్ల కలాపతి నీతూ బాయిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఆమెపై, కుటుంబ సభ్యులపై 2017 నుంచి 2026 వరకు సుమారు 30 ఎన్‌డీపీఎస్, ఎక్సైజ్ కేసులు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. వీటిలో 13 కేసులకు సంబంధించి ఆమె పరారీలో ఉన్నట్లు తెలిపారు. గంజాయి విక్రయాల ద్వారా భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు అనుమానిస్తూ ఆర్థిక లావాదేవీలపై కూడా దర్యాప్తు చేస్తున్నారు.

30 కేసులు.. 13 కేసుల్లో పరారీ

పోలీసుల వివరాల ప్రకారం.. నీతూ బాయి, ఆమె కుటుంబ సభ్యులపై 2017 నుంచి 2026 మధ్య సుమారు 30 ఎన్‌డీపీఎస్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కేసులు నమోదయ్యాయి. వీటిలో 13 కేసుల్లో ఆమె పోలీసులకు చిక్కకుండా తప్పించుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. గతంలో పలుమార్లు అరెస్టయి జ్యుడీషియల్ కస్టడీకి వెళ్లినప్పటికీ, బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత తిరిగి గంజాయి వ్యాపారాన్ని కొనసాగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. నానక్‌రామ్‌గూడ, గచ్చిబౌలి ప్రాంతాల్లో భారీగా గంజాయిని కొనుగోలు చేసి, చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి విక్రయిస్తున్నట్లు దర్యాప్తులో గుర్తించారు. ముఖ్యంగా అద్దె ఇళ్లలో నివసించే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని సరఫరా చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

పోలీసుల నిఘా నుంచి తప్పించుకునేందుకు నివాసాలు మార్పు

గత రెండేళ్లుగా పలు కేసుల్లో నిందితురాలిగా ఉన్న నీతూ బాయి పోలీసులకు చిక్కకుండా తరచూ నివాసాలు మారుస్తున్నట్లు అధికారులు గుర్తించారు. నానక్‌రామ్‌గూడ, గచ్చిబౌలి, లంగర్‌హౌస్ ప్రాంతాల్లో ఇళ్లు మారుస్తూ నిఘా నుంచి తప్పించుకునే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. మొబైల్ ఫోన్ వినియోగాన్ని కూడా తగ్గించినట్లు వెల్లడించారు. 2026 జూన్‌లో సైబరాబాద్ నార్కోటిక్స్ పోలీసులు నానక్‌రామ్‌గూడలోని ఆమె నివాసంపై దాడి చేశారు. అయితే అప్పటికి ఆమె అక్కడ లేకపోవడంతో రూ.2.60 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. గంజాయి కొనుగోలు కోసం ఆ ఇంటికి వచ్చినట్లు అనుమానించిన సుమారు 50 మందిని గుర్తించి కేసులు నమోదు చేశారు.

ఆటోలో వెళ్తుండగా పట్టుకున్న ఈగల్ ఫోర్స్

నీతూ బాయి కదలికలపై ఈగల్ ఫోర్స్ టెక్నికల్ బృందం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. సాంకేతిక సమాచారం, క్షేత్రస్థాయి పరిశీలన ఆధారంగా ఆమె ఆచూకీని గుర్తించారు. చివరకు మంగళ్‌హాట్ వైపు ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఆమె వద్ద నుంచి రూ.1,59,500 నగదు, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నీతూ బాయి కుటుంబానికి సంబంధించిన గంజాయి అక్రమ రవాణా వ్యవహారాల్లో గతంలోనూ భారీగా మత్తు పదార్థాలు, నగదు పట్టుబడ్డాయి. 2023 ఆగస్టులో ఆమె కుమారుడు స్కార్పియో వాహనంలో 22 కిలోల గంజాయిని తరలిస్తుండగా గోల్కొండ పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం కుటుంబానికి సంబంధించిన ఆస్తుల తనిఖీల్లో సుమారు రూ.40 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. అదే ఏడాది అక్టోబర్‌లో గచ్చిబౌలి పోలీసుల దాడిలో 7.5 కిలోల గంజాయి, రూ.5 లక్షల నగదు పట్టుబడ్డాయి.



తొలిసారి కాబోయే భార్యతో సాయి దుర్గాతేజ్.. మెగా హీరో పోస్ట్ వైరల్

మెగా కుటుంబంలో పెళ్లి సందడి మొదలైంది. చిరంజీవి మేనల్లుడు, హీరో సాయిదుర్గా తేజ్ కిరణ్ నిశ్చితార్థం ఘనంగా జరిగింది. నవంబరు 5న హైదరాబాద్‌లోని హిల్టన్ హైదరాబాద్ జీనోమ్ వ్యాలీ రిసార్ట్‌లో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వేడుకను నిర్వహించారు. కొణిదెల, అల్లు కుటుంబ సభ్యులు ఈ వేడుకకు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. మెగాస్టార్ చిరంజీవి, సురేఖ కొణిదెల, రామ్‌చరణ్, అల్లు అర్జున్, స్నేహారెడ్డి, అల్లు బాబీ, నీలా షా, వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి, వారి కుమారుడు వాయువ్ తేజ్ ఈ వేడుకలో పాల్గొన్నారు. ఎంగేజ్‌మెంట్‌కు సంబంధించిన ఫోటోలను రామ్ చరణ్‌తో పాటు మెగా హీరోలంతా సోషల్ మీడియాలో షేర్ చేయడంతో వీరి పెళ్లి విషయం బయటకు తెలిసింది. అయితే సాయిదుర్గా తేజ్ మాత్రం నిశ్చితార్థం రోజు ఎలాంటి ఫోటోలను షేర్ చేయలేదు. దీంతో ఆయన కాబోయే భార్యను ఎలా పరిచయం చేస్తాడా అనే ఆసక్తి మెగా అభిమానుల్లో నెలకొంది. ఎట్టకేలకు నేడు తన ప్రేమ, పెళ్లి విషయాన్ని అధికారికంగా తెలియజేస్తూ.. 'ఐ లవ్ యూ' అంటూ ఎంగేజ్‌మెంట్‌లో కిరణ్‌తో కలిసి దిగిన ఫోటోని షేర్ చేశాడు. ఇలా సింపుల్ ప్రేమలేఖతో తన ప్రేమ, పెళ్లి విషయాన్ని అధికారికంగా ప్రకటించాడు. కాగా, కిరణ్, సాయిదుర్గా తేజ్ కొన్నాళ్లుగా ప్రేమలో ఉన్నారు. వీరిద్దరి చిన్నప్పటి నుంచి పరిచయం ఉంది. మొదట్లో స్నేహితులుగా ఉన్న వీరిద్దరు..కొన్నాళ్ల తర్వాత ప్రేమలో పడ్డారు. పెద్దల అంగీకారంతో ఇప్పుడు పెళ్లికి సిద్ధమైనట్లు తెలుస్తోంది.

పెళ్లి డేట్ ఫిక్స్..

ఎంగేజ్‌మెంట్ తర్వాత సాయిదుర్గా తేజ్ పెళ్లి డేట్‌పై సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వచ్చాయి. తాజాగా పెళ్లి డేట్‌ని అధికారికంగా ప్రకటిస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ 10న హైదరాబాద్‌లో వీరి వివాహం జరగనుంది. ఈ వేడుకకి మెగా ఫ్యామిలీతో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు.



ఏడేళ్ల తర్వాత తమిళంలో నటిస్తున్నా.. 'ఓం' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మమ్ముట్టి!

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి శుక్రవారం జరిగిన 'ఓం' ప్రీ-రిలీజ్ వేడుకలో తనదైన శైలిలో మాట్లాడి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన సినిమా విశేషాలను పంచుకుంటూ సరదాగా, అదే సమయంలో ఆసక్తికరంగా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'పేరన్బు' చిత్రం తర్వాత సరిగ్గా ఏడేళ్లకు తాను మళ్లీ ఒక తమిళ సినిమా చేస్తున్నానని మమ్ముట్టి తెలిపారు. ఆ సినిమా తర్వాత మరిన్ని మంచి తమిళ ప్రాజెక్ట్‌లు చేయాలని చాలా మందిని అడిగానని, కానీ ఎవరూ తనను పట్టించుకోలేదంటూ ఆయన చమత్కరించారు. అయితే, ఈ 'ఓం' సినిమా మాత్రం తన కెరీర్‌లో ఎంతో ప్రత్యేకంగా, గుర్తుండిపోయేలా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇక తన సినీ ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ.. సూపర్‌స్టార్ రజనీకాంత్, ధనుష్ వంటి దిగ్గజ నటులతో కలిసి పనిచేసిన అనుభవాన్ని పంచుకున్నారు. "ఇప్పుడు నా పక్కనే ధనుష్ కొడుకు ఉన్నాడు, వాడు ఎప్పుడు సినిమాల్లోకి వచ్చి నటిస్తాడో నాకైతే తెలియదు" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు సభలో నవ్వులు పూయించాయి. ఈ చిత్ర కథాంశం గురించి మాట్లాడుతూ.. ఇందులో ఎన్నో వైవిధ్యమైన భావోద్వేగాలు ఉన్నాయని తెలిపారు. సామాన్య ప్రజల జీవితాలతో ముడిపడిన కొండ ప్రాంతపు నేపథ్యం, సాయిపల్లవి పాత్ర, ధనుష్ పాత్ర.. ఇలా ఎన్నో కథలు ఈ చిత్రంలో ఉన్నాయని, అయితే సినిమా కథను మాత్రం తాను ఇప్పుడే పూర్తిగా రివీల్ చేయబోనని స్పష్టం చేశారు. షూటింగ్ అనుభవాలను వివరిస్తూ.. ఈ సినిమా షూటింగ్ కేవలం 45 రోజుల్లో పూర్తవుతుందని మొదట్లో తనకు చెప్పారని, కానీ అది కాస్తా ఆరు నెలలకు పైగా సాగిందని చెప్పారు. ఇందులో స్మగ్లర్ నేపథ్యంలో సాగే ఘట్టాలు ఉండటంతో చాలా వరకు రాత్రిపూటే షూటింగ్ చేయాల్సి వచ్చిందని సరదాగా గుర్తుచేసుకున్నారు. తన ప్రసంగం ఎప్పుడూ సరదాగా నవ్వులు పంచేలా ఉంటుందని, కానీ ఈ సినిమా మాత్రం అందుకు పూర్తిగా భిన్నంగా ఎంతో సీరియస్‌గా ఉంటుందని మమ్ముట్టి తెలిపారు.

2026లోనూ నో రిలీజ్.. మరి ఇంకెప్పుడు?



తెలుగులో చాలామంది హీరోలున్నారు. వీళ్లలో స్టార్ హీరోలని పక్కనబెడితే కొందరు మిడ్ రేంజ్ హీరోలకు ప్రేక్షకుల్లో మంచి ఆదరణే ఉంది. కానీ అందుకు తగ్గట్లు వాళ్లు సినిమాలు తీయట్లేదు. తీసినా సరే అవి థియేటర్లలో రిలీజ్ కావట్లేదు. అలాంటి ఓ చిత్రమే 'స్వయంభు'. నిఖిల్ హీరో. ఇంతకీ ఈ మూవీ ఏమైంది? రిలీజ్ చేస్తారా చేయరా? స్వామి రారా, కార్తికేయ, ఎక్కడిపోతావు చిన్నవాడ సినిమాలతో హిట్స్ కొట్టిన నిఖిల్.. 'కార్తికేయ 2'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఈ క్రమంలోనే 'స్వయంభు' అనే పాన్ ఇండియా సినిమాని మూడునాలుగేళ్ల క్రితం ప్రకటించాడు. 2023 ఆగస్టులోనే దీని షూటింగ్ మొదలైంది. ఇప్పటికి మూడేళ్లు గడిచిపోయాయి గానీ సదరు చిత్రం రిలీజ్ జాడలేకుండా పోయింది. ఎప్పుడు థియేటర్లలోకి వస్తుందో తెలియని పరిస్థితి. ఈ ఏడాది ఫిబ్రవరిలో శివరాత్రికే 'స్వయంభు' రిలీజ్ చేసేస్తామని ప్రమోషన్లతో టీమ్ హడావుడి చేశారు. టీవీ షోల్లో పాల్గొని, పలు ఇంటర్వ్యూలు ఇచ్చారు. కానీ వాయిదా పడింది. వేసవికి వచ్చేస్తామని అన్నారు కానీ అదీ జరగలేదు. తర్వాత నుంచి టీమ్ సైలెంట్ అయిపోయింది. ఇప్పుడు నవంబరు నెల. మరో 50 రోజుల్లో 2026 పూర్తవుతుంది. ప్రాక్టికల్‌గా చూస్తే ఈ ఏడాదిలో రిలీజ్ అసాధ్యం. పోనీ వచ్చే ఏడాది వద్దామనుకుంటే సంక్రాంతి సీజన్ ఇప్పటికే ఫుల్ అయిపోయింది. ఫిబ్రవరి, మార్చి, ఆపై వేసవి బెర్తులు నిండిపోతున్నాయి. మరి 'స్వయంభు' ఎప్పుడొస్తుందో ఏంటో?

'కార్తికేయ 2' హిట్ కాకముందు వరకు నిఖిల్ చేసిన సినిమాలు తెలుగులోనే రిలీజ్ అయ్యేవి. ఎప్పుడైతే ఈ పాన్ ఇండియా గోలలో పడ్డాడో అప్పటినుంచి రెగ్యులర్‌గా కనిపించకుండాపోయాడు. సాధారణ ప్రేక్షకులు చాలామంది ఇతడిని మర్చిపోయారు! 'స్వయంభు' కాకుండా రామ్ చరణ్ నిర్మాతగా 'ద ఇండియన్ హౌస్' అని ఓ ప్రాజెక్ట్ అనౌన్స్ చేశారు. అది ఉందో లేదో? 'స్వయంభు' రిలీజ్‌తో పాటు తన సినిమాలపై క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం నిఖిల్‌కి ఎంతైనా ఉంది!



ఈ ఏడాది హ్యాట్రిక్ హిట్స్.. 'సీన్' కలెక్షన్ ఎంత?

ఈ ఏడాది సూర్య నామసంవత్సరంగా సాగుతుంది. ఎందుకంటే వేసవిలో ఓ సినిమాతో, వర్షాకాలంలో మరో మూవీతో.. ఇప్పుడు చలికాలంలో మరో చిత్రంతో వచ్చి వరసగా హిట్స్ కొట్టాడు. మరి లేటెస్ట్‌గా వచ్చిన 'సీన్'కి ప్రేక్షకుల నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తోంది? తొలిరోజు కలెక్షన్ ఎన్ని కోట్లు వచ్చాయ్? 'ఆవేశం' లాంటి క్రేజీ మూవీ తీసిన దర్శకుడు జీతూ మాధవన్.. హీరో సూర్యతో కలిసి చేసిన తమిళ మూవీ 'సీన్'. నజ్రియా హీరోయిన్ కాగా నస్లేన్ విలన్‌గా చేశాడు. ప్రమోషనల్ కంటెంట్‌తోనే బజ్ వచ్చేలా చేశారు. సినిమా కూడా అందుకు తగ్గట్లే అదిరిపోయింది. అటు తమిళం, ఇటు తెలుగు నుంచి పాజిటివ్ టాక్ వచ్చింది. కామెడీ క్రైమ్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన ఈ చిత్రం చాలామందిని అలరిస్తోంది. ఇకపోతే తొలిరోజు ఈ సినిమాకు రూ.19.15 కోట్ల నెట్ కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. తమిళం నుంచి రూ.16.15 కోట్లు రాగా తెలుగు నుంచి రూ.3 కోట్ల మొత్తం రాబట్టినట్లు సమాచారం. ప్రస్తుతానికి టాక్ బాగుంది. దీపావళి సెలవులు కూడా కలిసొచ్చాయి కాబట్టి వీకెండ్ అయ్యేసరికి వసూళ్లు పెరిగే అవకాశముంది.

'సీన్' విషయానికొస్తే.. క్రైమ్ బ్రాంచ్‌లో డీఎస్పీగా పనిచేసే ప్రేమ్ రాజ్ (సూర్య) తన తెలివి తేటలతో క్లిష్టమైన కేసులను ఈజీగా సాల్వ్ చేస్తుంటాడు. సీరియల్ కిల్లర్ విక్టర్ (టోవినో థామస్)ను అరెస్ట్ చేసిన తర్వాత తన ఉద్యోగానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకుంటాడు. అది పెండింగ్‌లో ఉండగానే నగరంలో వరుస హత్యలు జరుగుతుంటాయి. అవన్నీ సీరియల్ కిల్లర్ విక్టర్ చేసిన మర్డర్స్ మాదిరే ఉంటాయి. విక్టర్ జైల్లో ఉంటే బయట ఆ హత్యలు ఎవరు చేస్తున్నారనేది మిస్టరీగా మారుతుంది. అదే సమయంలో ప్రేమ్ సంబంధించిన ఓ సంచలన నిజం క్రైమ్ బ్రాంచ్ చీఫ్ స్టీఫెన్‌కి తెలుస్తుంది. దీంతో విక్టర్‌ని ఉద్యోగం నుంచి తప్పిస్తాడు. అయినప్పటికీ సీరియల్ కిల్లర్ కేసుని ప్రేమ్ సవాల్‌గా తీసుకుంటాడు. మాయ(నజ్రియా) సాయంతో ఈ కేసులను విచారిస్తుంటాడు. అసలు ఆ హత్యలు చేస్తున్నదెవరు? ప్రేమ్ ఆ సీరియల్ కిల్లర్‌ని ఎలా పట్టుకున్నాడు? పై అధికారుల దగ్గర ప్రేమ్ దాచిన నిజం ఏంటి? ప్రేమ్‌కు ఉన్న సమస్య ఏంటి? ఈ కేసు విచారణలో ప్రేమ్‌కి మాయ ఎలాంటి సహాయం చేసింది? ఈ కథలో ఈశ్వరన్ (నస్లేన్) పాత్ర ఏంటి అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512